నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 25, అక్టోబర్ 2023
16 పేజీలు





# ఘనంగా దసరా పర్వదిన వేడుకలు

- శమీ పూజల్లో పాల్గొన్న భక్తులు
- ఆకర్షణగా నిలిచిన శ్రీకైలాస శంకరులు
- వేడుకల్లో పాల్గొన్న మంత్రి జగదీష్‌రెడ్డి



ప్రభాతవార్త సూర్యాపేట : దసరా పర్వదిన వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. తెలంగాణ పండుగ కావడంతో పిల్లలు, పెద్దలు, కుటుంబసభ్యులు, స్నేహితుల నడుమ ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. వేకువజాముననే తలంటు స్నానాలు ఆచరించి ఇండ్లను మామిడి తోరణాలతో అలంకరించి పిండి వంటలు చేసుకొని వైభవోపేతంగా భక్తులు దసరా పండుగను జరుపుకున్నారు. సుదూర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా స్వగ్రామాలకు చేరుకొని కుటుంబ సభ్యులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ఆలయాల్లో నిర్వహించిన శమీ పూజలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు.

2లో...

## చేయి చేయి కలుపుదాం.. కాంగ్రెస్‌ని అధికారంలోకి తెద్దాం

- ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



16లో...

## చెలరేగిన పిచ్చికుక్కలు

10మందిపై దాడి
తీవ్రంగా గాయపడిన వారిని హైద్రాబాద్ ఫీవర్ ఆసుపత్రికి తరలింపు



16లో...


# మా రూటే సెపరేటు

## అంతా మా యిష్టం

- బెల్టుషాపుల నిర్వహణలో వైన్స్ యాజమాన్యాల దందా
- ఎన్నికల కోడైనా అధికారుల ఆదేశాలైనా మా లెక్కలు వేరే..?
- మామూళ్లతో సరి ఆదేశాలు హరి

గరిడేపల్లి, ప్రభాతవార్త : వడ్డించేవారు మనోళ్లయితే ఇంకేముంది అంతా మన ఇష్టమే కదా అడిగేవారే ప్రశ్నించేవారే దందాకు సై అంటే ఇక అడ్డేముంది అది ఏ దందా అయి నా మూడు పువ్వులు ఆరుకాయలు అన్నట్లే కదా గరిడేపల్లి మండలం కీతవారిగూడెంలోని మద్యం దుకాణాల యాజమాన్యం మారూటే సెపరేటన్న రేంజ్‌లో అక్రమ దందా యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. వీరు మద్యం సిండికేట్లలో గడించిన అనుభవాన్ని అంతా రంగరించి అమలుచేస్తున్నారు కీతవారిగూడెం మద్యం దుకాణాల పరిధిలో నిర్వహించే బెల్టు షాపుల నుంచి అక్రమ మద్యం సరఫరా వరకు యదేచ్ఛగా దందా చేస్తున్నారు.

2లో..



వైన్ షాపు నుంచి బెల్టు దుకాణానికి మద్యం తరలిస్తున్న దృశ్యం

# మా రూటే సెపరేటు

**మొదటి పేజీ తరువాయి**

ఇదేమటని ప్రశ్నించేవారు అక్రమాలకు అడుట్టవేసే అధికారులు మామూళ్ల మత్తులో తేలాడుతున్నారు నెలరోజుల క్రితం వరకు అధికార పార్టీ అండదండలతో దందా సాగించిన వీరంతా ఇప్పుడు కూడా అదే లెవల్లో కొనసాగించటమే ఆశ్చర్యకరమైన విషయం ఎందుకంటే ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమల్లో ఉంది అయితే ఏమి మాకు ఎన్నికల కోడ్ అయినా ఇంకే దైనా సరే మా లెక్కలు మాకుంటాయి అంటు దందాను సాగిస్తున్నారు. వాడ వాడలా బెల్టు షాపులు జంకు గొంకు లేకుండా నడుపుతున్నారు. ఎన్నికల కోడ్ ప్రా రంభంలో సంబంధిత అధికారులు కాస్తంత హడావడి చేసి బెల్టు షాపులు బందు చేసినట్లు చేశారు. కాని ముందు గేటు వేసి ఉంటుంది వెనక నుంచి దందా కొనసాగుతుంది. మద్యం ప్రియులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా అన్ని గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహణ సాగుతూనే ఉన్నాయి. దీనిపై ఎవరైనా పిర్యాదు చేస్తే అధికారలు రాక నిర్వాహాకులకు ముందే సమాచారం అందుతుందంటే అధికారులు వైన్ యాజమాన్యం బెల్టు షాపు నిర్వాహకులు ఎలాంటి రిలేషన్‌షిప్ మెయింటెన్ చేస్తున్నారో ఇట్టే తెలుస్తుంది. మద్యం దుకాణాల్లో మరి మరొక ముందడుగు వేసి ఖర్చు తగ్గించేందుకు మైనర్‌లతో మద్యం అమ్మకాలు సాగిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. కీతవారిగూడెం మద్యం దుకాణాల పరిధిలో అనేక సమస్యాత్మక గ్రామలున్నాయి. రాజకీయ చైతన్యవంతమైన ఈగ్రామాల్లో అడ్డుఅదుపులేకుండా బెల్టు దుకాణాలలో మద్యం అమ్మకాలు చాటుగా సాగిస్తున్నప్పటికి పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఎన్నికల వేళ సమస్యాత్మక గ్రామాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అందరికి తెలిసిందే. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో చిన్నచితక గొడవలు జరుగుతున్నాయి. అసలే ఎన్నికలు, ఈపరిస్థితులలో గ్రామాల్లో 24గంటలు మద్యం బెల్టు దుకాణాల ద్వారా అందుబాటులో ఉంటుందంటే అధికారులు గ్రామాలకు ఏం మెసేజ్ ఇస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలి**

మండలంలోని కీతవారిగూడెం మద్యం దుకాణాల పరిధిలోనే అధిక సంఖ్యలో సమస్యాత్మక గ్రామాలున్నాయి. రాజకీయచైతన్యంతో సమస్యాత్మక గ్రామాలుగా పొ నుగోడు, వెలిదండ, తాళ్లమొల్కాపురం, కోనాయిగూడెం, రంగాపురం, కొత్తగూడెం, రాయినిగూడెం లాంటి గ్రామాలున్నాయి. గతంలో అనేకసార్లు ఎన్నికల సమయంలో ఘర్షణలు జరిగిన సంఘటనలున్నాయి. ఎన్నికల సమయం దగ్గర పడుతున్నా కొద్ది ఈ గ్రామాల్లో రాజకీయ వేడి కూడా పెరుగుతుంది. ఇలాంటి సమయంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో సంబంధిత అధికారులు సమస్యాత్మక గ్రామాల్లో బెల్లుషాపులు నిర్వహణను అడ్డుకోకుంటే గొడవలు జరిగే అవకాశం ఉంటుందనే అభిప్రాయాలను ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు గతంలో అనేకసార్లు కల్తీ మద్యం లబ్యమైన సంఘటనలు కూడా ఉన్నాయి. ఎన్నికల సమయంలో లాభాలకోసం అక్రమ మద్యం అమ్మకాలు జరిగే అవకాశం కూడా లేకపోలేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**బెల్టు షాపులలో అధిక ధరలు**

గ్రామాల్లో నిర్వహించే బెల్టు దుకాణాలలో ఎంఆర్‌పి కంటే 20 నుంచి 30 రూపాయల వరకు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. మద్యం దుకాణంలో దొరకని మందు బెల్టుషాపుల్లో దొరుకుతుందంటే పరిస్థితి ఏమిటో అర్ధమవుతుంది. మద్యం దుకాణం నుంచి బెల్టుషాపులకు సరఫరా చేసే మందుకు ప్రతి క్వార్టర్‌కు 10 నుంచి 20 రూపాయల వరకు వసూలు చేస్తున్నట్లు బెల్టు షాపులు నిర్వహకులు చెబుతున్నారు. దీంతో తాము కూడా మరో 20 రూపాయలు అదనంగా వసూలు చేయటంతో ప్రతి బాటిల్‌కు 30 నుంచి 40 రూపాయలు మద్యం ప్రియులపై భారం పడుతుంది. ఇదంతా కళ్లకు కట్టినట్లు కనపడుతున్నా వాస్తవాలు తెలిసినా పట్టించుకోవాల్సి న అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో మునిగిపోతున్నారు. ఒక్కొక్క మద్యం దుకాణం పరిధిలో బెల్టుషాపుల ద్వారా మద్యం ప్రియుల నుంచి అ క్రమంగా లక్షల రూపాయలు ఆదాయాన్ని వైన్ షాపు యాజమాన్యం దోచుకుంటున్నారనేది వాస్తవం. మద్యం ప్రియులు ఎన్ని ఆరోపణలు చేసినా, అధికారులకు పిర్యాదులు చేసినా పలితం మాత్రం శూన్యం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈసమయంలోనైనా ఎన్నికల కోడ్ పటిష్టంగా అమలుచేసి గ్రామాల్లో బెల్లు షాపులు నిర్వహణను అడ్డుకుని తమ విధులకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.
ఈవిషయంపై వివరణకోసం ఎక్సైజ్ అధికారులకు ఫోన్ చేయగా అందుబాటులో లేరు.

# ఘనంగా దసరా వేడుకలు



**మఠంపల్లి అక్టోబర్ 24 ప్రభాతవార్త :** మండలవ్యాప్తంగా దసరా ఉత్సవాలను భక్తులు భక్తి శ్రద్ధలతో కన్నులపండువగా జరుపుకున్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనర్సింహస్వామి దేవాలయానికి దసరా ఉత్సవాల సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. మండలకేంద్రంలోని కనకదుర్గ దేవాలయంలో శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం అమ్మవారు మహిషాసురమర్ధిని, రాజరాజేశ్వరి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. సాయంత్రం ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించు కొని తరించారు. అర్చకులు సోమయాజుల సూర్యనారాయణ, శరత్‌చంద్ర ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్య క్రమాలు జరిగాయి. సాయంత్రం శమీ పూజ కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. కోలాట భజనలు, భక్తి విభావరి కార్యక్రమాలతో గ్రామస్థులందరు శమీ వృక్షం వద్దకు చేరుకొని శమీ పూజలో పాల్గొన్నారు. అనంతరం కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిటీ వారు ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ఆలయప్రాంగణంలో ఏర్పాటు చేసిన బాణసంచా కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమాల్లో మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా దసరా పర్వదిన వేడుకలు

**మొుదటి పేజీ తరువాయి**

రావణ వధ నేపథ్యంలో బాణసంచా కాల్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జమ్మిగడ్డ వీధులు జనసంద్రంతో నిండిపోయాయి. ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. శమీ పూజకు భక్తులు బారులు తీరారు. ఆలాయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. సాంప్రదాయ పద్ధతిలో శమీ మంత్రంతో రూపొందించి పత్రాలపై భక్తులు తమ కోరికలు రాసి జమ్మివృక్షంకు సమర్పించారు. శమీ పూజల అనంతరం పాలపిట్టను చూడటం ఆచారం. పలువురు ఏర్పాటు చేసిన పాలపిట్టకేంద్రాల వద్ద భక్తులు పాల పిట్టను దర్శించుకున్నారు. వేద పండితులు శమీ పత్రాలతోపాటు జమ్మి ఆకులు భక్తులకు అందజేసి ఆశీర్వదించారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి శమీ పూజల్లో పాల్గొన్నారు. ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్‌తో కలసి వాహన, ఆయుధపూజల్లో పాల్గొన్నారు. మంత్రి జగదీష్‌రెడ్డి చేపట్టే ప్రతి పనిలో విజయం సాధించాలని వేద పండితులు ఆశీర్వదించారు. సర్వ మతాలకు సామాజిక విందు ఏర్పాటు చేసిన మంత్రి వారితో కలసి విందులో పాల్గొన్నారు. అదేవిధంగా సూర్యాపేట మండల పరిషత్ కార్యాలయంలో ఏరా ్పటు చేసిన జమ్మి వృక్షాల వద్ద శ్రీసంతోషి దేవస్థానం ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన కైలాస శంకరుల స్టేజీ అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. పెద్ద ఎత్తున భక్తులు కైలాస శంకరులను



దర్శించుకునా న్నరు. మున్సిపాల్టీ సహకారంతో భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. రామ్‌కో కంపెనీ ఆధ్వర్యంలో ఉచితంగా ప్రసాదము, సిఎంఆర్ ఆధ్వర్యంలో ఉచిత నీటి సరఫరా చేశారు. కాగా జిల్లా పోలీస్ కార్యాలయంలోకూడా దసరా వేడుకలను నిర్వహించారు. ఆయుధాల, వాహనపూజలు చేపట్టారు. ఎస్‌పి రాహుల్ హెగ్డే, సిబ్బంది పూజల్లో పాల్గొన్నారు. అందరు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రజలకు ఉత్తమమైన సేవలందించాలని ఎస్‌పీ అన్నారు. ప్రజలకు, పోలీస్ సిబ్బంది, కుటుంబసభ్యులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని తుంగతుర్తి, కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో కూడా దసరా పర్వదిన వేడుకలు శమీ పూజలు ఘనంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరికలు



**చింతలపాలెం అక్టోబర్ 24 ప్రభాతవార్త**

మండలపరిధిలోని కిష్టాపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుల, టిడిపి మండల కోఆప్షన్ మెంబర్ సయ్యద్ సైదా, తనతోపాటు 50 కుటుంబాల నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సైదిరెడ్డి సమక్షంలో సోమవారం సాయంత్రం కారు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కిష్టాపురం గ్రామంలో ఎమ్మెల్యే గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. అనంతరం గులాబి కండువా కప్పుకొని కారు ఎక్కిన నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేసి నియోజకవర్గ అభివృద్ధితో పాటు పడుతున్న ఎమ్మెల్యే సైదిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్య క్రమంలతో జడ్‌పిటిసి చంద్రకళ, ఎంపిటిసి సైదిరెడ్డి, నాయకులు నన్నెబుజ్జి, ఆలే సైదా, ఇస్మాయిల్, నాగులు, మస్తాన్, బలిరెడ్డి, సత్యం, కుమారస్వామి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఖాజా ఫయాజ్‌కు ఆర్థిక సాయమందించిన జమాతే ఇస్లామీ హింద్

**హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 24 ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంప్‌లో నివాసముంటున్న మహమ్మద్ ఖాజా ఫయాజ్ అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి వారి ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని మంగళవారం జమాతే ఇస్లామి హింద్ పట్టణ అధ్యక్షుడు షేక్ మజీద్ ఇస్లామి హింద్ పట్టణ అధ్యక్షుడు షేక్ మజీద్ ఇస్లామి హింద్ సంస్థ ప్రతినిధులతో మాట్లాడి ఖాజా ఫయాజ్ జీవన భృతికై ఒక తోపుడు బండి, కిరాణం, ఫ్యాన్సీ సంబంధించిన వస్తువులు వారికి అందజేయడం జరిగింది. అనారోగ్యంతో బాధపడుతున్న ఖాజా ఫయాజ్‌కు సహాయం అందించడం పట్ల స్థానిక ముస్లిం సోదరులు జమాతే ఇస్లామి హింద్ పట్టణ అధ్యక్షుడు షేక్ మజీద్‌ను అభినందించారు.



# రాజాపేట పోలీసు స్టేషన్‌లో ఆయుధపూజ



**రాజాపేట, ప్రభాతవార్త**

రాజాపేట మండలం కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో దసరా పండు సందర్భంగా సోమవారం ఆయుధ పూజ నిర్వహించారు. ఎస్సై సుధాకర్‌రెడ్డి పోలీసు బృందం సిబ్బంది కార్యక్రమంలో పాల్గొనగా పూజారి వైరాగ్యం చంద్రశేఖర్, పంతులు మంత్రోచ్చారణాలు చేస్తూ ఆయుధాలకు పూజలు చేశారు. కంకణా ధారణ తీర్థ ప్రసాద వితరణ స్వీట్లు పంపిణీ కార్యక్రమాన్ని ఎస్సై సుధాకర్‌రెడ్డి చేపట్టారు. ఉన్నతాధికారులకు, మండల ప్రజలకు, ప్రతినిధులకు, పోలీసు సిబ్బందికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## పులిచింతల చెక్‌పోస్ట్ వద్ద

# వాహన తనిఖీలు

**చింతలపాలెం అక్టోబర్ 24 ప్రభాతవార్త :** ఎన్నికల దృష్ట్యా మండలపరిధిలోని పులిచింతల ప్రాజెక్ట్ వద్ద ఏరా ్పటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా మంగళవారం ఏపి 07 టిఈ 0765 అనే అశోక్ లేలాండ్ వాహనంలో రూ.80 వేల నగదు, ఏపి 07టిఈ 0765 రూ.70 వేల నగదు, ఏపి 39 యుఏ 4693 రూ.80 వేలనగదు, ఏపి 07టిఈ 0765 రూ.లక్ష 37,300ల నగదు పట్టుబడినట్లు ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు. స్వాధీనం చేసుకున్న నగదును ఎఫ్ఎస్‌టి బృందానికి అందజేస్తామన్నారు. ఎన్నికల నిబంధనలను ఉల్లఘించి తరలిస్తున్న డబ్బును సీజ్ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్ఐ తెలిపారు. రూ.50 వేలకు మించి నగదు తరలిస్తున్న వారంతా అందుకు సంబంధించిన ధృవపత్రాలు కలిగి ఉండాలని సూచించారు. ఈ తనిఖీలల్లో పోలీస్ బృందం, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# చౌటుప్పల్ ఘనంగా దసరా వేడుకలు





*చౌటుప్పల్, అక్టోబర్ 24 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండల వ్యాప్తంగా సోమవారం విజయ దశమి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పల్లె పల్లెలో భక్తి భావంతో దసరా వేడుకలను జరుపుకున్నారు. జమ్మి చెట్ల వద్ద శమి పూజలు చేశారు. చెడుపై మంచి విజయం సాధించిన దినంగా భావిస్తూ నరకాసుర వద్ద గావించారు. గ్రామాల్లోని వివిధ ప్రధాన ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ శివారులో జమ్మిచెట్టుకు మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు సంధ్య దంపతులు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, ఆలయ పూజారి పెద్ది సుధాకర్‌శర్మ, పట్టణ ప్రముఖులు, మున్సిపల్ కౌన్సిలర్లు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు జరిపారు. ప్రధాన ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నా పెద్దా తేడా లేకుండా ఒకరికొకరు జమ్మి ఆకు పెట్టుకుంటూ శుభా కాంక్షలు తెలియజేసుకున్నారు. పలు గ్రామాల్లో దుర్గాదేవి నవరాత్రోత్సవాల వేడుకలను పూర్తిచేసుకొని నిమజ్జనం గావించారు. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో జాతీయ రహదారి వద్ద ఏర్పాటు చేసిన రావణాసుర వదను మున్సిపల్ చైర్మన్ రాజు, ఎసిపి మొగిలయ్యలు గావించారు. దసరా సందర్భంగా మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ ఇన్స్పెక్టర్ దేవేందర్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల పోలీస్ అధికారులతో సమీక్షించారు. ప్రశాంతమైన వాతావరణంలో దసరా వేడుకలను జరుపు కోవడం పట్ల అధికారులు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. వేడుకల్లో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, వార్డు కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీహరిహర పుత్ర అయ్యప్ప సన్నిధిలో అన్నదానం

*అనంతగిరి, ప్రభాతవార్త :*



తెలంగాణా శబరిమల అనంతరగిరి శ్రీహరిహరపుత్ర అప్పయ్య సన్నిధిలో నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్న దాతలకు అయ్యప్ప స్వామి అనుగ్రహం ఉండాలని, దాతల ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్విరామంగా కొనసాగాలని అయ్యప్పను దేవస్థాన కమిటీ సభ్యులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు గురుస్వామి యరసాని రవిస్వామి, గడిడేపల్లి ఉపేందర్, అంకతి శ్రీను గురుస్వామి, అధిక సంఖ్యలో దీక్షాధారణ స్వాములు పాల్గొన్నారు. కాగా మంగళవారం కొండపల్లి శ్రీవాత్సవ్, కావ్య దంపతులు, వారి కుమారుడు శ్రీహాన్ అన్నదాన కార్యక్రమాన్ని జరిపించారు.

## పోలీస్‌స్టేషన్‌లో ఆయుధపూజ

*గరిడేపల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన గరిడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో దసరా పండుగ సందర్భంగా మంగళవారం ఆయుధపూజ నిర్వహించారు. ప్రతి సంవత్సరం పోలీస్‌స్టేషన్‌లో దసరా పండుగరోజు ఆయుధపూజ నిర్వహించటం ఆనవాయితీగా జరుగుతుంది. స్థానిక ఆలయ పూజారి కొంపెల్ల కృష్ణారావు ఆయుధపూజ నిర్వహించారు. కార్యక్రమంలో గరిడేపల్లి ఎస ఐ వెంకటరెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఉత్సవానికి ఘనంగా నిమజ్జనం

*చౌటుప్పల్, అక్టోబర్ 24 ప్రభాతవార్త*

చౌటుప్పల్ పట్టణంలో శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ప్రతిష్టింపజేసిన దుర్గామాత ఉత్సవ విగ్రహానికి మంగళవారం నిమజ్జనం గావించారు. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఒడిబియ్యంను మహిళా భక్తులు పోశారు. అనంతరం అమ్మవారి చీరను వేలం పాట వేయగా మునుకుంట్ల పద్మావతి సత్యనారాయణగౌడ్ దక్కించుకున్నారు. గత నవ రాత్రులు ప్రత్యేక పూజలు అందుకున్న దుర్గామాత విగ్రహానికి ప్రత్యేకంగా తయారు చేసిన వాహనంలో ఊరేగింపు నిర్వహించి స్థానిక గ్రామ చెరువులో నిమజ్జనం గావించారు. వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు-సంధ్య దంపతులు, మున్సిపల్ వైస్ చైర్మన్ బతుతల శ్రీశైలంగౌడ్, ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఆలయ మాజీ ధర్మకర్తలు మునుకుంట్ల



సత్యనారాయణ, ఉప్పల కుసుమ కృష్ణమూర్తి, పస్తం గంగరాములు, జక్కర్తి శేఖర్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, దాడి సురేందర్‌రెడ్డి, బొడ్డు రాజేందర్‌రెడ్డి, నల్ల పర్వతాలు, చింతల తిరుమల్‌రెడ్డి, మామిడి రాములు, దాడి పద్మ సురేందర్‌రెడ్డి, చింతకింది అంజయ్య, కాసుల వెంకటేశం, మారం శ్రావని, సుర్వి శ్రావణి, పాండాల కిరణ్, సంగమేశ్వర్, ఆలయ అర్చకులు పెద్ద సుధాకర్ శర్మ, కిషోర్ శర్మ తదితరులున్నారు.

## మండలి చైర్మన్ గుత్తా, ఎమ్మెల్యే చిరుమర్తికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

*చిట్యాలరూరల్, అక్టోబర్ 24, ప్రభాతవార్త*

విజయదశమిని పురస్కరించుకుని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మంగళవారం తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలను మర్యాదపూర్వకంగా వేర్వేరుగా కలిసి శాలువాలతో సత్కరించి, జమ్మి ఆకు ఇచ్చి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, రాచకొండ కిష్టయ్య, సర్పంచులు కక్కిరేణి బొందయ్య, మర్రి జలెందర్ రెడ్డి, ఉపసర్పంచ్ బాతరాజు రవీందర్, మహంకాళి మచ్చేందర్, దేవాలయ చైర్మన్లు చెరుకు మధుసూదన్, బొంతల రామకృష్ణారెడ్డి, బాలగోని బాలరాజు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకింది వెంకటేష్,ఆవుల నాగరాజు, భీమిడి చిన్నవెంకట్ రెడ్డి,పంతంగి మధనాచారి, మారగోని శివశంకర్ గౌడ్, అరూరి శ్రీశైలం ఉన్నారు.



## అంబరాన్నంటిన దసరా సంబురాలు

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

*చిట్యాలరూరల్, అక్టోబర్ 24, ప్రభాతవార్త*



చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి (దసరా) వేడుకలను మంగళవారం చిట్యాల మండల వ్యాప్తంగా అన్నీ గ్రామాల ప్రజలు భక్తిశ్రద్ధలతో అంబరాన్నంటేలా సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. అత్యంత పెద్ద పండుగగా భావించే దసరాకు తమ ఆడపడుచులను ఇళ్లకు పిలిపించుకొని కుటుంబ సభ్యులంతా ఆనందంగా గడిపారు. ఉదయం ఆలయాలకు వెళ్లి వాహనాలు, ఆయుధాలకు పూజలు చేశారు. సాయంత్రం నూతన వస్త్రాలు ధరించి జమ్మి చెట్టు వద్ద శమీ పూజలు నిర్వహించి, జమ్మి ఆకును కోసుకుని, పాలపిట్టను దర్శించుకున్నారు. జమ్మి ఆకు పంచుకొని ఆత్మీయ ఒకరికొకరు ఆలింగనం చేసుకుని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాత్రి గ్రామ ప్రధాన కూడళ్లలో రావణ ప్రతిమ దహనం కార్యక్రమాలు నిర్వహించారు.

## రాజరాజేశ్వరి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త*

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను మండలమంతటా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అమ్మవారి గుడిలో కొలువుదీరిన పార్వతీ అమ్మవారు సోమవారం ఉదయం మహిశాసుర మర్ధినీ దేవిగా, సాయం కాలం రాజరాజేశ్వరి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామంలోని దేవాలయంలో ఉదయం గ్రామస్థుల సమక్షంలో ఆయుధ పూజ, సాయం కాలం శమీ పూజ, దసరా పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. అమ్మవారి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు, సమస్త గ్రామస్థులకు శుభం చేకూరాలని ఆశీర్వదించారు



# ముఖ్యమంత్రి కేసిఆర్ సభను విజయవంతం చేయాలి



కోదాడ రూరల్ ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావచ్చి సభను విజయవంతం చేయాలని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపు నిచ్చారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ పట్టణ ముఖ్య నాయకుల మరియు కార్యకర్తల సమావేశాన్ని స్థానిక పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. నవంబర్ 30వ తేదీన జరిగే అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో కోదడ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి మరయు రాష్ట్రంలో సీఎం కెసిఆర్ సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్క ఓటరు తెలియజేసి ముఖ్యంగా కోదాడ పట్టణం అన్ని వార్డుల్లోని ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఓటర్లతో చర్చించి మళ్ళీ కోదాడ గడ్డపై అత్యధిక మెజారిటీతో గులాబి జెండా పట్టణంలో నిర్వహించే కోదాడ ప్రజాశ్వీరాద సభకి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యకర్తలు పార్టీని కాపాడితే పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్నారు. వారి చేతులకు మనమంతా మరింత బలం కావాలని అన్నారు. సీఎం కెసిఆర్ పాలనా దక్షత, ప్రజా రంజక పాలన ముందు స్వార్థ శక్తులు, విపక్షాల కుట్రలు ఫలించవు, వాటిని తిప్పికొట్టాలని చూపించారు. బిఆర్ఎస్ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు, వార్డు అధ్యక్షలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది కేఎల్ఎన్ కాంగ్రెస్‌లో చేరిక

కోదాడ రూరల్ ప్రభాతవార్త: కోదాడ రూరల్ పట్టణానికి చెందిన న్యాయవాది, జాతీయ కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కేఎల్ఎన్ ప్రసాద్ గౌడ్ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ఆధ్వర్యంలో సోమవారం కోదాడ నియోజకవర్గంలోని వివిధ సంఘాల ముఖ్య అనుచరుల సుమారు 800మంది కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..కేఎల్ఎన్ ప్రసాద్ మాకు చిరకాల స్నేహితుడు, నిబద్ధత నిజాయితీ గల వ్యక్తి అని ఆయన రాకతో కోదాడ మరియు హుజూర్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ బలం పెరుగుతుందని అన్నారు. రాబోయే రోజులలో కేఎల్ఎన్‌కి మంచి సముచిత స్థానం కల్పిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, 50వేల మెజారిటీతో గెలుస్తుందని అన్నారు. ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డికి కేఎల్ఎన్ గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వంగవీటి రామారావు, కౌన్సిలర్ కందుల కోటేశ్వరరావు, గంధం యాదగిరి, షాబుద్దీన్, ఒంటిపులి వెంకటేష్, బషీర్, పార్టీలో చేరన వారు పాలారం సర్పంచ్ బెల్లంకొండ కిరణ్, అనంతగిరి డిజెపి మండల ప్రధాన కార్యదర్శి మొక్క రమేష్, కోదాడ నియోజకవర్గం టిఆర్ఎస్వీ మాజీ అధ్యక్షులు బెల్లంకొండ సతీష్, మాజీ ప్రధాన కార్యదర్శి పోలంపల్లి వీరేందర్ గౌడ్, మాజీ కార్యదర్శి, సోమగాని బాలా గౌడ్, 30వ వార్డు మాజీ



టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాలేబోయిన శ్రీనివాస్, కాపుగల్లు, గౌడ సొసైటీ అధ్యక్షులు కాసాని వీరబాబు, గణపవరం సొసైటీ అధ్యక్షులు కారింగుల వీరయ్య, స్థానిక 12వ బ్లాక్ మహిళా ప్రతినిధులు బొడ్డుపల్లి సుమలత, చెరకుపల్లి శోభ, గణపవరం రజక, సంఘం ప్రతినిధులు భూమా శ్రీనివాస్, ఉల్లేందుల సతీష్, వీరయ్య, కెఎల్ఎన్ యువసేన, ప్రతినిధులు, కె శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

-కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్

అనంతగిరి ప్రభాతవార్త: పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని కోదాడ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. అనంతగిరి మండలం వాయిల సింగవరం గ్రామానికి చెందిన సుమారు 100మంది కార్యకర్తలు మంగళవారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గింజుపల్లి రమేష్ ఆధ్వర్యంలో మల్లయ్య యాదవ్‌ని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాయకులు పార్టీ మారినంత మాత్రాన కార్యకర్తలు అధైర్యపడవద్దు అని అన్నారు. వారికి ఎల్లప్పుడు అండగా ఉంటానని ఆయన అన్నారు. పార్టీ మారిన వారికి ప్రజలు బుద్ధి చెపుతారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి కొల్లు సుబ్బారావు. మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కంటునాగార్జున, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు బొర్రా యశ్వంత్, దేవులపల్లి నాగరాజు, కంటుచిన నాగేశ్వరరావు, కంటు గోపి, కంటు వెంకటి, దాసరి పుల్లయ్య, దాసరి వీరబాబు, తుంగం రామాంజనేయులు, నల్లబోతుల గోపి, చాగంటి గోపి, తుంగం గోపి, పులకాని గోపి. బుర్రా బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఆపదలో ఉన్న స్నేహితుని కుటుంబానికి అండగా బాల్య మిత్రులు

కోదాడ రూరల్ ప్రభాతవార్త:



కోదడ పట్టణ పరిధిలోని కొమరబండలో ఆపతలో ఉన్న స్నేహితుడి కుటుంబానికి రూ.21,500లు ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. కొమరబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1997-98 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు తమ తోటి స్నేహితుడు షేక్ మజీద్ అకాల మరణం వల్ల, నిరుపేదైన ఆ కుటుంబాన్ని ఆదుకునేందకు వారు ముందకు వచ్చారు. తమకు తోచినంత పోగుచేసి మజీద్ పిల్లల చదువుల ఖర్చుల కోసం భార్యకు రూ.21,500ల నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, మామిడి రామారావు, దాసరి జయ సూర్య, బత్తుల లింగరాజు, పసుపులేటి అంజిబాబు, కాలతిరిపి కృష్ణ, దేవ పంగు ధన మూర్తి, గూడూరు చేన్నారాయుడు, షేక్ జానీ, సంపేట ఉపేందర్, చక్రవర్తి, రన్ హుస్సేన్, కిరణ్, కందుల లక్ష్మయ్య, మద్దెల వెంకన్న, లతీఫ్, ఆతుకూరి నాగలక్ష్మి, మాధురీ, షరీప్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా దసరా పర్వదిన వేడుకలు

నడిగూడెం అక్టోబర్ 24 ప్రభాతవార్త



మండల కేంద్రమైన నడిగూడెం చుట్టు పక్కల గ్రామాల్లో దసరా పర్వదిన వేడుకలు ఘనంగా భకి శ్రద్దలతో నిర్వహించారు. కుటుంబసభ్యులు, స్నేహితుల నడుమ ఆనందోత్సవాలతో వేడుకలు జరిగాయి. స్థానిక శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో శమీ పూజలు భక్తి శ్రద్దలతో నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలోని ఆలయాల్లో శమి పూజలు చేపట్టగా భక్తులతో ఆలయాలు కిక్కిరిసాయి. బృందా వనపురం గ్రామంలో చత్రపతి శివాజి యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో అన్నదానంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో ఛైర్మన్ పుట్ట రమేష్‌గౌడ్, ఎస్ఐ ఎం.ఏడుకొండలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి.

## కాంగ్రెస్‌లో చేరిక

నడిగూడెం అక్టోబర్ 24 ప్రభాతవార్త



మండల కేంద్రమైన నడిగూడెంలో మంగళవారం బిఆర్ఎస్‌కు చెందిన 20కుటుంబాలు కాంగ్రెస్‌పార్టీలో చేరాయి. మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు బి.వెంకటరెడ్డి పార్టీ కండువాలను కప్పిఇ వారిని ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు కోదాడు నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ గెలుపు ఖాయమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. అందరు ఐక్యంగా పనిచేసి పద్మావతిరెడ్డిని గెలిపించాలన్నారు. చినవెంకన్న, భూపాల్, పోతురాజు, మహేష్, ఉపేందర్ తదితరులు కాం గ్రెస్‌పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎంపిటిసి గుండు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు సుధీర్, వెంకటరెడ్డి, నర్సి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 12 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిక

అనంతగిరి ప్రభాతవార్త:



అనంతగిరి మండల కొత్తగోల్ తండా గ్రామం నుండి టిపిసిసి ఉపాధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సమక్షంలో మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యాబాబు నాయక్, గ్రామశాఖ బానోతు వేణు ఆధ్వర్యంలో 12 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు, పాల్గొనడం జరిగింది.

# వైభవంగా విజయదశమి వేడుకలు

**ధర్మపురి,ప్రభాతవార్త :** ధర్మపురి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో విజయదశమి వేడుకల్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు.వేడుకల్లో భాగంగా స్థానికులు తమ ఇండ్లలో పూజలు నిర్వహించగా తమ వాహనాలకు సైతం పూజలు నిర్వహించారు.ఉదయం వేళలో శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం వేళలో లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో శ్రీ యోగా ఉగ్ర లక్ష్మి నరసింహస్వామి వార్ల ఉత్సవ మూర్తులతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులను పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పల్లకిలపై ఆసీనులను చేశారు.అనంతరం దేవాలయం నుండి మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా కమలాపూర్ రోడ్డు వైపు గల శమీ వృక్షం వద్దకు వెళ్లారు.శమీ వృక్షం కింద





ఏర్పాటు చేసిన వేదికపై ముగ్గురు స్వాములను ఆసీనులను చేశారు.అనంతరం అర్చకులు మరోసారి స్వామివార్లకు పూజలు నిర్వహించగా వేలాదిమంది భక్తులు పూజల్లో పాల్గొన్నారు.పూజలు నిర్వహించిన అనంతరం తిరిగి ఊరేగింపుగా స్వామి వార్లను దేవాలయానికి తీసుకువచ్చారు.భక్తులు అధిక సంఖ్యలో దేవాలయానికి వెళ్లి మరోసారి స్వామి వార్లను దర్శించుకున్నారు.పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ,ఉదయం నుండి రాత్రి వరకు పండుగ వేడుకల్ని జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్,డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,జగిత్యాల డిఎస్పీ వెంకటస్వామి,మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ,దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న,ఈవో శ్రీనివాస్,వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న రిజిస్టర్ జనరల్ హైకోర్టు ఆఫ్ తెలంగాణ



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని మంగళవారం హైకోర్టు రిజిస్టర్ జనరల్ ఆఫ్ తెలంగాణ తిరుమల దేవి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారికి కోడె మొక్కులు చెల్లించారు. గర్భాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం ఇవ్వగా, ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయయ పర్యవేక్షకులు అలీ శంకర్, ప్రొటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, పోసాని రాజులు ఉన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో పటిష్ట బందోబస్తు





- జిల్లాకు వచ్చిన కేంద్ర సాయిధ పోలీసు బలగాలు
- క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి - జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్

**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :** త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనాలు జరగకుండా రాజన్న సిరిసిల్ల పోలీసు సిబ్బందికి సహాయంగా బిఎస్ఎఫ్ రెండు కంపెనిల 200 మంది కేంద్రా సాయిధ పోలీసు బలగాలు రావడం జరిగిందని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో 100మంది జిల్లా పోలీస్ సిబ్బందితో కలిసి 200 కేంద్ర బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ వంటి కవాతను జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతవారణంలో ఎన్నికలు జరిగేలా శాంతి భద్రతల సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. రాబోయే ఎన్నికలకు సంబంధించి జిల్లాకు 200 మంది బృందంతో కూడిన బలగాలు వచ్చాయని త్వరలో మరిన్ని బలగాల వస్తాయని అన్నారు. జిల్లాలో సమస్యత్మక పోలింగ్ కేంద్రాలుగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లాలో మొత్తం 560 పోలింగ్ స్టేషన్ ఉండగా అందులో 118 క్రిటికల్ స్టేషన్స్ గుర్తించడం జరిగిందని అన్నారు. ఎవరైన చట్ట విరుద్దంగా ప్రవర్తించిన గోడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరిగుతుదని ఎన్నికలు ప్రశాంత వాతవారణంలో జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. పాత నేరస్తులను ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా బైండోవర్ చేస్తున్నామని అన్నారు. జిల్లా పరిధిలో అవసరమైన ప్రదేశాల్లో 05 చెక్ పోస్టులు పాటుగా డైనమిక్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో బిఎస్ఎఫ్ కమాండెంట్ అడిషనల్ కమాండెంట్ సిరిసిల్ల డిఎస్పి ఉదయ్ రెడ్డి, సిఐ ఉపేందర్, అర్ఐ యాదగిరి, ఎస్ఐలు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ సర్కార్ కు కాలం దగ్గర పడింది

- మాజీ ఎమ్మెల్యే విజ్జన్న - కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు



**ఓదెల, ప్రభాత వార్త:** సిఎం కేసీఆర్ సర్కార్ కు కాలం దగ్గర పడిందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం అని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యక్షుడు చింతకుంట విజయ రమణ రావు అన్నారు. ఓదెల మండలం శానగొండ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యక్షుడు చింతకుంట విజయ రమణ రావు ఆధ్వర్యంలో గూడెం మాజీ సర్పంచ్ టి. సదయ్య, వార్డు సభ్యులు కార్తీక్, గౌడ సంఘం అధ్యక్షులు రవీందర్, యూత్ అధ్యక్షులు అభిలాష్, యూత్ ఎస్సి సెల్ అధ్యక్షులు ప్రశాంత్, మాజీ వార్డు సభ్యులు కుశలయ్య, రైతు సమన్వయ సమితి సభ్యులు ప్రకాష్, నాయకులు ఎం. వెంకట రెడ్డి, కె. పోచాలు, టి. వినోద్, టి. శ్రీనివాస్, ఈ. మధుసూదన్, ఎండి. అన్వర్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేశారు. కాగా వారందరికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ యాత్రను కొనసాగించారు. 9 ఏండ్ల టిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికి ఇల్లు రాలేదని, కరెంటు బిల్లులు, సిలిండర్ ధరలు, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నింటాయి. పంటకు గిట్టుబాటు ధర రాలేదని, కేసీఆర్ ప్రభుత్వానికి కాలం దగ్గర పడిందని, సిఎం కేసీఆర్, ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి ల మాయమాటలు ప్రజలు నమ్మె పరిస్థితుల్లో లేరని వారన్నారు. అదే విధంగా తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ఎంపిటిసి రాగిడి రవీందర్ రెడ్డి, కట్కూరి సమ్మిరెడ్డి, కోమల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రౌతు మనోజ్ రెడ్డి, రజనీకాంత్, బ్రహ్మచారి, రవీందర్ రెడ్డి, ఆళ్ళ సుమన్ రెడ్డి, బొంగోని శ్రీనివాస్ గౌడ్, రెడ్డి రజనీకాంత్, పడాల రాజు, ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశాంత ఎన్నికలకు ప్రజలు సహకరించాలి

- కేంద్ర బలగాలతో కలిసి కవాతులో పాల్గొన్న జిల్లా ఎస్పీ


**వేములవాడ, ప్రభాతవార్త:** నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలంతా సహకరించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ తెలంగాణ చౌక్ రాజన్న ఆలయం అమరవీరుల స్థూపం వరకు నిర్వహించిన పారా మిలటరీ దళాల ఫ్లాగ్ మార్చ్‌ను ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించచేందుకు సన్నాహాలు చేస్తున్నామని, ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని, రాబోయే ఎన్నికలకు సంబంధించి జిల్లాకు 200 మంది బృందంతో కూడిన కేంద్ర బలగాలు వచ్చాయని, త్వరలో మరిన్ని బలగాలు వస్తాయని అన్నారు. శాసన సభ ఎన్నికల సందర్భంగా ఇప్పటి నుంచే క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అన్నారు. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలో మొత్తం 560 పోలింగ్ స్టేషన్స్ ఉండగా, ఇందులో 118 క్రిటికల్ స్టేషన్స్ ఉన్నాయని, ఎవరైనా చట్టవిరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. పాత నేరస్థులను ముందు జాగ్రత్త



చర్యలలో భాగంగా బైండోవర్ చేస్తున్నామని అన్నారు. జిల్లా పరిధిలోని అవసరమైన ప్రదేశాల్లో 05 చెక్ పోస్టులతోపాటుగా డైనమిక్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అక్రమ నగదు తరలింపు వంటి నేరాలను అడ్డుకునేందుకు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, సరైన పత్రాలు లేకుండా నగదు తదితర వస్తువులు తీసుకెళ్తే సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో బిఎస్ఎఫ్ కమాండెంట్, అడిషనల్ కమాండెంట్ వేములవాడీ డీఎస్పీ నాగేంద్ర చారి, సిఐ కరుణాకర్, కృష్ణ కుమార్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, బిఎస్ఎఫ్ సిబ్బంది ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక

**కొడిమ్యాల,ప్రభాతవార్త :** కొడిమ్యాల మండలం పూడూర్,నాచుపల్లి గ్రామల నుండి 50 మంది బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జి మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.చేరిన వారిలో పూడూర్ మాజీ సర్పంచ్ చింతపంటి ఐలయ్య, అసంపల్లి లింగయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి తాజోద్దిన్, రఘునందన్‌రావు, చీకట్ల సాయిలు,అంబటి తిరుపతి,తదితరుల జాయిన్ అయ్యారు. మండల కాంగ్రెస్ నాయకులు కడారి మల్లేషం,పిడుగు ప్రభాకర్‌రెడ్డి,నాగభూషణం రెడ్డి,చంద్రమోహన్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.





# రామగుండం బి పవర్ హౌస్‌లో అగ్నిప్రమాదం

- షార్ట్ సర్క్యూట్‌తో ఘటన

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం 62.5 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం గల బి పవర్ హౌస్ విద్యుత్ కేంద్రంలో మంగళవారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. విద్యుత్ కేంద్రంలో సాంకేతిక లోపంతో షార్ట్ సర్క్యూట్ జరిగిన అగ్ని ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటన ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఆస్తి నష్టం మాత్రం బాగానే జరిగినట్లు తెలుస్తోంది.

# ఓట్ల కోసమే హిందూ ముసుగు

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** ఓట్ల కోసం హిందూ ముసుగులు వేసుకున్న రాజకీయ నాయకులు బండి సంజయ్ రాజాసింగ్‌లు అని తమ రాజకీయస్వార్థం కోసం మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారే తప్ప వారికి అభివృద్ధిపై పట్టింపులేదని కరీంనగర్ టౌన్ బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. వీరి మాటలు నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని రాబోయే ఎన్నికల్లో ఓటమి తప్పదన్నారు. కరీంనగర్ 37వ డివిజన్ మీసేవా కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన బండి సంజయ్‌ను టార్గెట్ చేస్తూ విమర్శస్త్రాలను సంధించారు. సిఎం కెసిఆర్ మంత్రి కేటిఆర్‌లపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఓటమి ఎరుగని నాయకుడు తెలంగాణ కలను సాకారం చేసిన ఘనత సిఎం కెసిఆర్ దని అలాంటి నాయకుడిపై ఇష్టానుసారంగా మాట్లడడం మంచిదికాదన్నారు. మరోవైపు తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు స్వరాష్ట్ర సాధన కోసం మంచి ఉద్యోగాన్ని వదిలి ఉద్యమంలోకి వచ్చిన ఘనత కెటిఆర్ దన్నారు. ఉద్యమమే ఊపిరిగా కొనసాగుతున్న రోజుల్లో నువ్వు ఎక్కడున్నావు బండి సంజయ్ అంటూ నిలదీశారు. ఎమ్మెల్యేగా సిరిసిల్ల ప్రజల గుండెల్లో కొలువై ఉండి కల్లోలిత ప్రాంతమైన సిరిసిల్ల దిశాదశను మార్చిన ఘనత కెటిఆర్ దన్నారు. నీకు కెటిఆర్‌కు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. బండిసంజయ్ నోరు అదుపులో పెట్టుకోవాలని సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో 7అసెంబ్లీ నియోజకవర్గాలుంటే, 7 నియోజకవర్గాల్లో పోటి చేసేందుకు అభ్యర్థులు కరువై చివరకు ఇతర పార్టీల నుండి అరువుతెచ్చుకుంటున్న ఘనత బిజెపిదే అన్నారు. ఎంపిగా ఉన్న నిన్ను డిమోషన్ చేసి ఎమ్మెల్యేగా బరిలో దింపుతున్న పార్టీ బిజెపి అని ఎద్దేవా చేశారు. యువతను రెచ్చగొట్టి ఎంపిగా గెలిచిన నీవు ప్రధానిమోడీ హోంమంత్రి అమిత్‌షా దగ్గర నీకుటుంబం కోసం భరోసా తీసుకున్న నీవు నిన్ను నమ్ముకున్న ప్రజలకు, యువతకు ఎలాంటి భరోసానిచ్చావో



చెప్పాలన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కవన్న చల్ల మళ్లీ సింగిల్ డిపాజిట్ పరిమితమవుతుందన్నారు. నిన్ను నమ్ముకున్న కార్యకర్తలు, నాయకులు ఇప్పుడు మంత్రి గంగుల సమక్షంలో బిఆర్ఎస్‌లోకి వస్తున్నారన్నారు. మీపార్టీ 13మంది కార్పొరేటర్లు ఇప్పుడు నీతో ఉండేందుకు సిద్ధంగా లేరన్నారు. ఇప్పటి వరకు ఓటిమి అంటూ ఎరుగని నేత గంగుల కమాలాకర్‌పై పోటి చేస్తే ఓటమి తప్పదనే బండి సంజయ్ ఇతర నియోజకవర్గాలకు వలస పోయేందుకు ప్రయత్నించాడని ఎద్దేవా చేశారు. ఎక్కడికి పోయినా ఓటమి తప్పదని భావించిన ఆ పార్టీ అధిష్టానం కరీంనగర్ నుండే బరిలో దింపిందని మరోసారి మంత్రి గంగులపై ఓటమి పాలవడం ఖాయమని వరుసగా 4వ సారి గంగుల అసెంబ్లీలో అడుగుపెట్టడం ఖాయమన్నారు. ఓవైపు తిరుమల తిరుపతి దేవస్థానం, మరోవైపు ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడి దేవస్థాన నిర్మాణం ఏటా శ్రీహరి బ్రహ్మోత్సవాలు జరుపుతున్న అసలైన హిందువు గంగుల కమలాకర్ అని అన్నారు. అభివృద్ధి, ఆహ్లాదం, ఆధ్యాత్మికం కలిగలిపిన గొప్ప నగర నిర్మాత గంగుల కమలాకర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చల్లహరిశంకర్, గడ్డం ప్రశాంత్ రెడ్డి, షౌకత్ ఆలీ, గంగాధర చందు, నవాజ్, శ్రీనివాస్ రెడ్డి, రవి, వొడ్నాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# టిక్కెట్ ప్రకటనతో బిజెపిలో చిచ్చు

- పార్టీకి రాజీనామా చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమాకాంత్
- బరిలోకి దిగుతానంటూ లగిశెట్టి శ్రీనివాస్ హెచ్చరిక
- నియోజకవర్గంలో శ్రేణుల్లో అయోమయం - ఊహించని విదంగా బరిలో రాణి రుద్రమ
- పార్టీని వీడనున్న మరికొంత మంది నాయకులు

**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 24, ప్రభాతవార్త :** బిజెపి తొలి జాబితా విడుదల తరువాత సిరిసిల్ల నియోజకవర్గంలో చిచ్చు రాజుకుంది. బిజెపి సిరిసిల్ల నియోజకవర్గ అభ్యర్థిగా రాణి రుద్రమను ప్రకటించిన అనంతరం ఒక్కసారిగా అసమ్మతి భయటపడింది. స్థానికేతురాలైన రాణి రుద్రమకు టికెట్ కేటాయించడంతో ఆ పార్టీలో ఇప్పటి వరకు టికెట్ తమకే దక్కుతుందన్న ధీమాతో ఉన్న నాయకులు పార్టీని వీడుతున్నారు. బిజెపికి చెందిన నియోజకవర్గానికి చెందినకీలక నేతలు పార్టీని వీడుతున్నారు. తొలి జాబితాలో స్థానికంగా టికెట్లు ఆశించిన నాయకుల పేర్లు లేకపోవడంతో గందరగోళంగా మారింది. టికెట్ దక్కని నేతలు ఆవేదనతో పార్టీకి రాజీనామాలు చేస్తున్నారు. పద్మశాలీ సామాజిక వర్గానికి చెందిన నేత బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు లగిశెట్టి శ్రీనివాస్ టికెట్ తనకే వస్తుందన్న నమ్మకంతో ఉన్నారు. సిరిసిల్ల పట్టణంలో అత్యధిక శాతం పద్మశాలీల ఓట్లు ఉండడంతో తనకే టికెట్ దక్కుతుందన్న ధీమాతో ఆయన సిద్ధం పోటీకి సిద్ధం అయ్యారు. పార్టీ ప్రకటించిన జాబితాలో సిరిసిల్ల నియోజకవర్గానికి చెందిన నేతలకు కాకుండ రాణి రుద్రమకు టికెట్ ఇవ్వడంతో పార్టీ నాయకులు,







కార్యకర్తలు అయోమయంలో ఉన్నారు. పార్టీ నిర్ణయంతో పార్టీకి సంబందించిన నాయకులు పార్టీని వీడుతున్నారు. సిరిసిల్ల టికెట్ ఆశించిన ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రముఖ న్యాయవాది ఆవునూరి రమాకాంత్ రావు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుని పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం ప్రకటించారు. స్థానిక బిజెపి నాయకులతో పార్టీ అధిష్టానం మాట్లాడి టికెట్ కేటాయిస్తే బాగుండేదని అలా కాకుండ ఏకపక్షంగా టికెట్‌ను ప్రకటించడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ నుంచి కొద్ది మాసాల క్రితం బిజెపిలో చేరిన లగిశెట్టి శ్రీనివాస్ కూడ టికెట్ తనకే ఇస్తారని నమ్మకంతో నియోజకవర్గంలో పర్యటిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. తొలి జాబితాలో రాణి రుద్రమ అభ్యర్థిత్వం పార్టీ ఖరారు చేయడంతో శ్రీనివాస్‌తో పాటు అనుచరులు గందరగోళానికి గురయ్యారు.. ఇప్పటికైనా పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ అభ్యర్థిపై పునరాలోచించాలని కోరుతున్నారు. లేని పక్షంలో తాను సిరిసిల్ల బరిలో నిలుస్తానని హెచ్చరిస్తున్నారు. త్వరలో తన అనుచరులతో కలిసి భవిష్యత్తు నిర్ణయం తీసుకుంటానని శ్రీనివాస్ తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గం అభ్యర్థిని ప్రకటించిన తరువాత బిజెపిలో అసమ్మతి జ్వాలలు అధికమయ్యాయి. పద్మశాలీలు అధికంగా ఉన్నప్పటికి పద్మశాలీలకు టికెట్ ఏ పార్టీ కూడ కేటాయించకపోవడంపై పద్మశాలీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పద్మశాలీలకే టికెట్ సిరిసిల్ల టికెట్ ఇస్తే గెలిపించుకుంటామని తెలిపారు. డిమాండ్ చేశారు. బిజెపికి చెందిన మరికొంత మంది ముఖ్య నాయకులు త్వరలో పార్టీని వీడనున్నట్లు తెలుస్తోంది.

# బీర్ల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం పారుపల్లి గ్రామానికి చెందిన చీర వెంకటయ్య మంగళవారం ఆలేరు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో పార్టీలో చేరారు. కండువా కప్పి ఆహ్వానించి అభినందిచారు. ఈ కారక్రమంలో రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాలే సుమలత, యువజన విభాగం మండల శాఖ అధ్యక్షులు, ఇంజ నరేష్, శీతాల వీరయ్య, నర్సింహులు, పాండువుల బసవయ్య, బీసీ



సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, నరేష్ తదితరలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి

**నడిగూడెం అక్టోబర్ 24 ప్రభాతవార్త**



ఈనెల 29న కోదాడులో నిర్వహించే ప్రజా ఆశిర్వాద సభకు ముఖ్య మం త్రి కెసిఆర్ వస్తున్నందున విజయవంతం చేయాలని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, అన్నారు. స్థానికంగా మంగళవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను, బిఆర్ఎస్ మానిఫెస్టోను ఇంటింటికి ప్ర చారం చేయాలన్నారు. కోదాడులో బిఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్‌ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నర్సి రెడ్డి, గార్లపాటి శ్రీనివాసరెడ్డి, ఉపేందర్, వెంకటనర్స య్య, వీరస్వామి, నలమాద నారాయణరావు, చిన కోటిరెడ్డి, ఆంజనేయులు, చంద్రయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుధపూజ నిర్వహించిన సర్పంచ్

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త**



మండలంలోని చెర్వుగట్టు గ్రామంలో గ్రామ సర్పంచ్ మల్ల బాలకృష్ణ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డిల ఆధ్వర్యంలో గ్రామంలో మహర్నవమి సందర్భంగా ఆయుధ పూజను నిర్వహించారు. ప్రతి ఏటా సాంప్రదాయంగా జరుపబడుతున్న కార్యక్రమంలో ప్రజలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అందరూ శాంతియుతంగా పండుగను జరుపుకోవాలని కోరారు.అనంతరం వారు ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శతకోటి హరే రామ రామ జప యజ్ఞం

**రాజాపేట, ప్రభాతవార్త :**



రాజాపేట మండల కేంద్రంలోని శ్రీరామకృష్ణ సాయి మందిరంలో సోమవారం రాత్రి శతకోటి హరేరామ నామ జప యజ్ఞం నిర్వహించారు. మర్కుకు శ్రీభావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసపల్లి శ్రీధరశర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షుడు నంగునూరు రాజు ఆధ్వర్యంలో ఆలయ అర్చకస్వాములు చలివేదుల వెంకట రామకృష్ణాప్రసాదశర్మ సమక్షంలో భజన కార్యక్రమం నిర్వహించారు. మహిళా భక్తులు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శతకోటి హరేరామ నామ జప యజ్ఞ విశేషతను ఆలయ అర్చకస్వామి వివరించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

# బీఆర్ఎస్ పాలనలోనే అన్ని వర్గాల సంక్షేమం

### పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

**చిట్యాలరూరల్, అక్టోబర్ 24, ప్రభాతవార్త**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అన్నివర్గాల ప్రజలకు మేలు చేకూరిందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే వెంబావి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శి పంగరెక్క జగదీష్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉయ్యాల సత్తయ్య బీఆర్ఎస్ పార్టీలో చేరగా వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి జరగాలంటే గులాబీ పార్టీని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు ఆరూరి శ్రీశైలం, మంకాల మచ్చేందర్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దేవిరెడ్డి



సుధాకర్ రెడ్డి, ఆంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ బొంతల రామ కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకింది వెంకటేష్, పైళ్ల రఘుమారెడ్డి, నాయకులు ఏనుగు ఇంద్రసేనారెడ్డి, సుక్కంటి మోహన్ రెడ్డి నేర్లకంటి నరసింహారెడ్డి, జినుకల ప్రభాకర్, బైకాని నాగరాజు, బక్క శేఖర్, నాతి శ్రీనివాస్, ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, ముదుపు వెంకటరెడ్డి, బైకాని నరసింహ పాల్గొన్నారు.




## కొనసాగుతున్న చేరికలు

### అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారు - ఎమ్మెల్యే

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి రాష్ట్ర నిర్మాణంలో భాగస్వాములు కావాలనే సదుద్దేశ్యంతోనే బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామానికి చెందిన పెద్దగౌడ వంగాల శంకర్ గౌడ్, ఉప్పల శ్రీను, ఉగ్గేపల్లి లోకేష్, తదితరులు ఆయన సమక్షంలో పార్టీలో చేరగా వారికి గులాబి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించి పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు.

# గ్యారెంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరికలు

### కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం

**చిట్యాలరూరల్, అక్టోబర్ 24, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నుండి యువకులు మహమ్మద్ ఆసిఫ్, సాజీద్, అదిల్, ఆమేర్, ఉమన్, అఖిల్, సీమ రంజిత్, బండ రమేష్, గాదరి పవన్, బుస్సు సాయి, బొడిగె ప్రశాంత్, వెంకటేష్, షేక్ ఫర్వేజ్ లు వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి వీరేశం కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు, ప్రజలు, యువత సమస్యలను పట్టించు కోలేదని, మరోసారి ప్రజలను మభ్యపెట్టేలా చూస్తుందని ఆరోపించారు. ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా యువకులు ప్రచారం నిర్వహించాలని కోరారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్‌గౌడ్, బండ అంజయ్య, దుబ్బ కుమారస్వామి, మారగోని అంజయ్య, ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్, దోర్నాల రామచంద్రయ్య, గోపగోని నర్సింహా, నాయకులు చెరుకు స్వామి, నమ్ముల కిరణ్, కాసర్ల రాజు, షేక్ అసద్ అలీ, మిద్దెల మధు పాల్గొన్నారు.

## వాట్సాప్ గ్రూపు అడ్మిన్లకు అవగాహన కార్యక్రమం

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త**



జరునున్న ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో వివిధ వాట్సాప్ గ్రూపులను నిర్వహిస్తున్న అడ్మిన్‌లకు గ్రూప్ అడ్మినిస్ట్రేషన్ పై బుధవారం ఉదయం 10 గంటలకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని అన్ని గ్రూపుల అడ్మిన్‌లు తప్పనిసరిగా హాజరుకావాలని స్థానిక ఎస్సై సైదా బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతీ ఒక్క అడ్మిన్ తప్పక హాజరుకావాలని, రెచ్చగొట్టే పోస్టులు చేస్తే గ్రూపులను తొలగించడంతోపాటు అడ్మిన్‌లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# ఘనంగా దసరా సంబరాలు

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త**

తెలుగువారి పెద్ద పండు దసరా సంబరాలు మండలంమంతటా సోమవారం ఘనంగా జరుపుకున్నారు. అన్ని గ్రామాలలోని ఆలయాల ఆవరణలో, వివిధ గ్రామాలలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన అమ్మవారి మంటపాల ఆవరణలో జమ్మి చెట్టు కొమ్మను ఏర్పాటు చేసి శమీ పూజలను నిర్వహించి అమ్మవారి కృప అందరికీ కలగాలని అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి దసరా సంబరాలను ప్రారంభించారు. స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగ్య, అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయం దగ్గర ఉన్న అమ్మవారి మండపం వద్ద అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యులు శమీ పూజ నిర్వహించారు. వేణుగోపాలస్వామి ఆలయంలో, ఆంజనేయస్వామి ఆలయంలో, వాసవీ భవన్‌లో, కనదుర్గా



కాలనీలో అమ్మవారి మండపంలో, శమీ పూజ నిర్వహించిన అనంతరం ప్రజలు అమ్మవారి దర్శనం చేసుకుని ఒకరికొకరు జమ్మి ఇచ్చుకుని శుభాకాంక్షలు తెలుపుకుని ఉత్సాహంగా ఉత్సవాలు జరుపుకున్నారు.

## బిజిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యూనిఫామ్స్ అందజేత

**నకిరేకల్, అక్టోబర్ 24 ప్రభాతవార్త**



నకిరేకల్ మండలంలోని మంగలపల్లి, నర్సింహాపురం గ్రామాలకి చెందిన ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ వారికి యూనిఫామ్స్‌ను బిజిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు ఆధ్వర్యంలో అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవింగ్ విషయంలో ఎటువంటి ఏమరపాటుకు గురికాకుండా జాగ్రత్తగా డ్రైవింగ్ చేసుకుని, మీపై ఆధారపడి వున్న మీ కుటుంబ సభ్యులతో ఎల్లప్పుడు సుఖసంతోషాలతో వుండాలని, ఎల్లప్పుడూ తమ తోడ్పాటు మీకు వుంటుందని వారు సూచించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతల శ్రీనుయాదవ్, ఎస్ఎంసి చైర్మన్ గునగంటి సురేష్ గౌడ్, యూనియన్ అధ్యక్షుడు కొప్పుల మైసయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు మంద సైదులు, కార్యదర్శి మేడి సైదులు, కోశాధికారి జాల కోటిలింగం, ఇంచార్జి మేడి విక్రమ్, ట్రాక్టర్ డైవర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## గుత్తాకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త**



దసరా పండుగ సందర్భంగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పండుగ శుభాకాంక్షలను తెలిపారు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య మరియు పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు.

## దుర్గామాత పూజల్లో ఎమ్మెల్యే చిరుమర్తి

**నకిరేకల్, అక్టోబర్ 24 ప్రభాతవార్త**



మండలంలోని తాటికల్‌లో సోమవారం శ్రీ కనక దుర్గదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ దైవభక్తితోనే మానసిక ప్రశాంతత చేకూరు తుందన్నారు. అనంతరం చందుపట్ల గ్రామంలో దుర్గాదేవి శోభాయాత్ర కార్యక్రమంలో పాల్గొని విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

# 50 వేల మెజార్టీతో గెలిపించాలి : ఎంపి ఉత్తమ్

**హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 24 ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు, ఓట్లు వేసి 50వేల మెజార్టీతో గెలిపించాలని నల్లగొండ ఎంపి నలమాద ఉత్తమ్‌కు మార్‌రెడ్డి అన్నారు. మంగళవారం వేపలసింగారంలో బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు, ఎంపిటిసి ముడెం గోపిరెడ్డితోపాటు పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ రాష్ట్రంలో, నియోజకవర్గంలో అవినీతి పాలనకు ప్రజలు చరమగీతం పాడనున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో 50వేల మెజార్టీ రాకుంటే రాజకీయాల నుండి తప్పుకుంటానన్నారు. పాత, కొత్త నాయకులు కాంగ్రెస్ పార్టీలో కలిసి కట్టుగా పనిచేసి నన్ను గెలిపించాలన్నారు. పార్టీ అధికారంలోకి రాగానే 100 గజాల ఇండ్ల స్థలం పేదలకు ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మేనిఫెస్టోలో పేర్కొన్న పథకాలన్నీ మొదటి విడతలోనే అమల్లోకి తెస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మంత్రిగా ఉన్న సమయంలో రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, కమ్యూనిటీ హాళ్లు, సబ్ స్టేషన్లు నిర్మాణం చేసినట్లు తెలిపారు. 5 రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడంతోపాటు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం సాధించి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారన్నారు. ఎమ్మెల్యే సైదిరెడ్డి అవినీతిని సహించలేక ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో వచ్చిన



వారందరికీ సాదరంగా ఆహ్వానం పలుకుతూ కాంగ్రెస్ పార్టీలో రాబోయే ప్రభుత్వంలో వారికి సముచిత పదవులను ఇస్తామన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిలో ఉపసర్పంచ్ కర్నె సావిత్రి వీరారెడ్డి, పలువురు వార్డు సభ్యులు, గ్రామశాఖ నాయకులు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు చక్కెర వీరారెడ్డి, నాయకులు ఎరగాని నాగన్నగౌడ్, అల్లం ప్రభాకర్‌రెడ్డి, నిజాముద్దీన్, అరుణ్‌కుమార్, మంజునాయక్, దొంగరి వెంకటేశ్వర్లు, దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, కుందూరు శ్రీనివాసరెడ్డి, ఈద్పుగంటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రచార రథాలు ప్రారంభం

### - ప్రారంభించిన ఎమ్మెల్యే సైదిరెడ్డి

**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 24 ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోరుతూ సిద్ధంచేసిన పార్టీ ప్రచార రథాలను హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రారంభించారు. విజయదశమి సందర్భంగా పట్టణంలోని కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నియోజవర్గంలో ప్రచారం కొరకు సిద్ధం చేసిన పార్టీ ప్రచార రథాలకు పూజా కార్యక్రమం చేసి ప్రారంభించి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన తన గెలుపు కోసం ప్రచార రథాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ప్రచార రథాలు తెలంగాణ అభివృద్ధి కోసం సిఎం కెసిఆర్ చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించి పార్టీ గెలుపు కోసం పని చేస్తాయన్నారు. అమ్మవారి దీవెనలతో ప్రచారం మొదలు పెడుతున్నట్లు తెలిపారు. పండుగ వేళ అందరు సుఖ సంతోషాలతో మంచిగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు



తెలిపారు. విజయదశమి అంటే విజయానికి చిహ్నమని అందుకే పండుగ రోజు ప్రచార రథాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, కడియం వెంకటరెడ్డి, బెల్లంకొండ అమర్‌గౌడ్, ఉపేందర్, ఇమ్రాన్, రామిశెట్టి రాము, సోమగాని ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## పని చేసేవారిని ఎన్నుకుందాం- భావితరాలకు భవిష్యత్తునిద్దాం

*చండూరురూరల్,24అక్టోబర్,ప్రభాతవార్త:*

మూడు ప్రధాన రాజకీయ పార్టీల హామీలలో గ్యాస్ సిలిండర్‌అనేది ప్రధాన అంశంగా కనిపిస్తోంది.అసలు గ్యాస్ సిలిండర్‌తోనే మన బతుకులు ముడిపడి ఉన్నాయా...అనేక ప్రధాన సమస్యలు వదిలేసి సిలిండర్లు,ఫించన్లు అని ఇంకెన్నాళ్లు ప్రజలతో రాజకీయాలు చేస్తున్న నాయకుల ఆటలు కట్టి పని చేసేవారిని,సమస్యలు పరిష్కరించేవారిని ఎన్నుకుద్దాం.వాళ్ల ఖరీదైన కార్లలో తిరుగుతూ మనకు మాత్రం చిన్న చితకా తాయిలాలు పడేస్తూ ఓటర్లను మభ్యపెడుతూ అధికారంలోకి వచ్చి యద్దేచ్ఛగా పన్నులు,కరెంటు బిల్లులు, ఆర్టీసి, నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతూ ఉన్నా అడిగేవారు లేరు.మనం కట్టే పన్నులు మనకు సక్రమంగా ఉపయోగపడేలా చేసేవారిని ఎన్నుకుందాం. హరితాహారం పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఒక్క చెట్టు పెంచకున్నా, మద్యం బెండర్లు పెంచినా, అనేక ప్రభుత్వ నిధులు వృథా అవుతున్నా అడిగేవారు లేరు కాని,రోడ్డపక్కన పండ్లు కూరగాయలు అమ్ముకునే సామాన్యప్రజలకు మాత్రం ఫైన్లు వేసి కట్టమంటారు. ఓటర్లు ఆలోచించి పని చేసేవారిని ఎన్నుకుందాం-భావితరాలకు భవిష్యత్తునిద్దాం.

## జాతీయస్థాయి నెట్‌బాల్

### పోటీలకు ఎంపిక

*నాగార్జునసాగర్, అక్టోబర్ 24, ప్రభాతవార్త:*

ఈనెల 26 నుండి నవంబర్ 9 వరకు గోవాలో జరుగు 37వ జాతీయస్థాయి నెట్‌బాల్ పోటీలకు నాగార్జునసాగర్ పట్టణానికి చెందిన రమావత్ ధనుష్ నాయక్ ఎంపిక అయినట్టు నెట్‌బాల్ కోచ్ నల్లగొండ జిల్లా నెట్‌బాల్ కమిటీ జనరల్ సెక్రటరీ కిరణ్ కుమార్ తెలిపారు. ఈ ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.




## ఘనంగా దుర్గామాత శోభయాత్రలు

*బీబీనగర్, అక్టోబర్ 24 ప్రభాతవార్త*



శ్రీశ్రీశ్రీ దుర్గామాత శరన్నవరాత్రుల అనంతరం మంగళవారం అమ్మవారి శోభాయాత్రలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు కొండమడుగు, రాయరావుపేట, నెమరుగొమ్ముల, గూడూరు, మక్త అనంతారం, వెంకిర్యాల, రాఘవాపురం, అన్నంపట్ల తదితర గ్రామాల్లో నవరాత్రులు భక్తుల సేలందుకుని మంగళవారం నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో ఉత్సవ కమిటీల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు తదితరులున్నారు.



## శ్రీనివాస్ మృతికి సంతాపం తెలిపిన గ్రూప్ సభ్యులు

*చండూరు,24అక్టోబర్,ప్రభాతవార్త:*



చండూరు మున్సిపాలిటీలో గల వాకింగ్ గ్రూప్ సభ్యుడు గన్నవరం శ్రీనివాస్ గుండెపోటుతో మృతిచెందారు.అతని పార్థివదేహానికి వాకింగ్ గ్రూప్ సభ్యులు సంతాపం తెలిపారు.మంగళవారం శ్రీనివాస్ మృతదేహానికి గ్రూప్ అధ్యక్షులు ,ఆర్ఎంపిల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ నాగిళ్ల నరసింహా రావు పూలమాలవేసి నివాళులర్పించి ,సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట ఒకటవవార్డు కౌన్సిలర్ కోడి వెంకన్న,పందుల సత్యం, మాధగోని ప్రతాప్, పున్న రాజు, బోయపల్లి హనుమంతు, నాగరాజు, హైమత్, గురజాల ధనయ్య, తదితరులు ఉన్నారు.

## ఘనంగా విజయదశమి వేడుకలు

*చండూరు,24అక్టోబర్,ప్రభాతవార్త:*



చండూరు పట్టణంలో సోమవారం ఘనంగా విజయదశమి వేడుకలను ప్రజలు ఆనందంగా జరుపుకున్నారు. చండూరు మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న విజయదశమి పండుగ సందర్భంగా జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించారు. పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురా రోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు కోడి వెంకన్న, కొండెడ్డి యాదయ్య, పురోహితులు చెరువెల్లి ప్రవీణ్‌శర్మ, చెరువెల్లి హరికిషన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## మండలి చైర్మన్ గుత్తాకు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు

*చిట్యాలరూరల్, అక్టోబర్ 24, ప్రభాతవార్త*



దసరా పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని తన స్వగ్రామమైన చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామం లోని నివాసంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రనాయక్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి జమ్మి ఆకును ఇచ్చుపుచ్చుకొని ఆత్మీయ ఆలింగనం చేసుకొని దసరా శుభ కాంక్షలు,. తెలియజేశారు. వారి వెంట పెద్దకాపర్తి సర్పంచ్ మర్రి జలెంధర్ రెడ్డి, చిట్యాల పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్‌తోనే బీద ప్రజలు అభివృద్ధి చెందుతారు

### -కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

వలిగొండ, ప్రభాతవార్త :

కాంగ్రెస్ పాలనలోనే బీద ప్రజలు అభివృద్ధి చెందుతారని బీదలు పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్‌కు పట్టం కట్టండని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఇంటింటికి కాంగ్రెస్ మెనిఫెస్టో 6 గ్యారెంటీ కార్డులను మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ఇంటింటికి 6 గ్యారెంటీ కార్డులను అందించారు. సంగెం, వర్కట్‌పల్లి, గోకారం, జాలుకాలువ గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అని, అధికారం అనుభవించేది బీఆర్‌ఎస్ నేత కేసిఆర్ రెండు పర్యాయాలు ప్రజలు బీఆర్‌ఎస్ పార్టీకు పట్టం కడితే ఆయన తన కుటుంబాన్ని ధనువంతులను చేసి తెలంగాణ సొమ్మును దోచుకుని కుటుంబ పాలన సాగిస్తున్నాడని, ప్రతి ఎన్నికల ముందు అబద్ధాలతో కూడిన మెనిఫోస్టో విడుదల చేసి రెండు పర్యాయాలు అధికారం అప్పజెప్పారని అన్నారు. కానీ ఈ సారి తరిమికొట్టి పేదల పార్టీ కాంగ్రెస్‌కు పట్టం కట్టండని ప్రజలను కోరారు. ముఖ్యంగా సంగెం బొల్లేపల్లి కాజ్వే, ధర్మారెడ్డి, భీమలింగం కాల్వను, కల్వర్టులను బస్సు సౌకర్యాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేయిస్తానని అన్నారు. ఈ రెండు సార్లు ఇతర నియోజకవర్గాన్ని చెందిన పైళ్ళ శేఖర్‌రెడ్డిని గెలిపిస్తే సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మిస్తే అభివృద్ధి చేసినట్లేనా,



ప్రజల గోడు పట్టని ఎమ్మెల్యేను రాబోయే ఎన్నికల్లో ఓడించి స్థానికులైన మీ మండలానికి చెందిన నన్ను గెలిపిస్తే స్థానిక సమస్యలను తీర్చి ఎల్లప్పుడు మీ వెంటే ఉండి మీ అభివృద్ధికి సహకరిస్తానని, ఆశీర్వదించి చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించండి అని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, ఎంపీపీ నూతి రమేష్‌రాజు, జడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి, బద్ధం సంజీవరెడ్డి, గర్ధాసు బాలయ్య, ఆయా గ్రామాల కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్య సమక్షంలో గౌరాయపల్లి నుండి కాంగ్రెస్‌లో భారీ చేరికలు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

సీఎం కేసిఆర్ ఈ పదేళ్ళ పాలనలో నిరుద్యోగులను నిండా ముంచారని బీర్ల ఐలయ్య ఆరోపించారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలం గౌరాయపల్లి గ్రామం నుండి సుమారు 200ల మంది యువకులు అదేవిధంగా రాజాపేట మండలం పారుపల్లి గ్రామ సీనియర్ బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ ఎన్నికల్లో ఆలేరు ఎమ్మెల్యేగా బీర్ల ఐలయ్యను గెలిపించుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ .. మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి కేసిఆర్ ఇప్పుడు గృహలక్ష్మి పేరుతో మూడు లక్షలు ఇస్తామని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని బీర్ల ఐలయ్య అన్నారు. నీళ్ళు, నీధులు, నియామకాలు అని చెప్పి ఏర్పాటు చేసుకున్న ఏ ఒక్క పని సహకారం కాలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వని కేసీఆర్ తన కుటుంబంలో మాత్రం అందరికి పదవులు కట్టబెట్టుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిలో



భానుచందర్, ఉపేందర్, కృష్ణమూర్తి, నరేష్, రఘు, నరసింగరావు, శ్రీకాంత్, శేఖర్, మల్లేష్, కరుణాకర్, నరేష్, కృష్ణారెడ్డి, శ్రవణ్‌కుమార్, భరత్, వెంకటేష్ మధు, సాయి, మధు, తదితరులు చేరారు.

# దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న బిజెపి అభ్యర్థి

భువనగిరి ప్రభాతవార్త:



భువనగిరి అసెంబ్లీ బిజెపి అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి పట్టణంలో వివిధ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన దుర్గామాత అమ్మవారి విగ్రహాలను సందర్శించి పూజ నిర్వహించారు. ఆజాద్ రోడ్డులోని శ్రీరామ భక్త భజన మండలి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణ రూపంలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు. అదేవిధంగా నల్లగొండ రోడ్డులో గల శ్రీరామ్ తడాక్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాతను దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హిందూ సనాతన ధర్మాన్ని కాపాడుకోవల్సిన బాధ్యత ప్రతి హిందువుపై ఉన్నదని రాబోయేది రామరాజ్యమేనని సనాతన ధర్మాన్ని కాపాడే ఏకైక పార్టీ బిజెపి అని అన్నారు. ప్రతి హిందువు సనాతన ధర్మాన్ని కాపాడడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ భక్త భజన మండలి ఉత్సవ కమిటీ సభ్యులు వంగరి లక్ష్మిచ నారాయణ, దొంత లక్ష్మణ్, కొల్లూరు సతీష్, అశోక్, భాస్కర్, వెల్దుర్తి శ్రీనాథ్, పులుగం రాజేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్తిగూడెం ముదిరాజ్ సంఘం నూతన యూత్ కమిటీ ఎన్నిక

మోటకొండూర్,అక్టోబర్ 24, ప్రభాతవార్త :




మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ముదిరాజ్ సంఘం యూత్ కమిటీ ఎన్నికల మంగళవారం ముదిరాజ్ సంఘం గ్రామశాఖ అధ్యక్షుడు గుర్రాల రామకృష్ణ ముదిరాజ్ అధ్యక్షతన గ్రామంలో నిర్వహించారు. అధ్యక్షుడుగా రాజబోయిన రంజిత్ ముదిరాజ్, ఉపఅధ్యక్షుడుగా గుర్రాల నాగరాజు ముదిరాజ్, సహాయ కార్యదర్శిగా ఈర్ల మనీష్ ముదిరాజ్, కోశాధికారిగా పసుల మచ్చగిరిముదిరాజ్, సహాయ కార్యదర్శిగా ఈర్ల మనీష్‌ముదిరాజ్, సోషల్ మీడియా కన్వీనర్‌ఘా గుర్రాల మహేష్‌ముదిరాజ్, గుర్రాల ఈశ్వర్ ముదిరాజ్, బలపాల రాజు ముదిరాజ్, గుర్రాల స్వామి ముదిరాజ్, గుర్రాల రామకృష్ణ, గుర్రాల ప్రవీన్, గుంటుక వినయ్, గుర్రాల సాయి, గుర్రాల గణేష్‌తో 32 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రాజబోయిన రంజిత్ ముదిరాజ్ మాట్లాడుతూ .. ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజ్ యూత్‌ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతానని అన్నారు. అనంతరం ముదిరాజ్ సంఘం గ్రామపెద్దలు ఎన్నికైన నూతన కమిటీని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం గ్రామపెద్దలు, గుర్రాల కిష్టయ్యముదిరాజ్, గుర్రాల రవిముదిరాజ్ గుర్రాల వెంకన్న ముదిరాజ్, సొప్పరి మచ్చగిరి ముదిరాజ్, ఈర్ల జహంగీర్ ముదిరాజ్, అన్నెబోయిన జహంగీర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

# బీర్ల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో ఆత్మకూరు మండలం పల్లెర్ల గ్రామానికిచెందిన బీఆర్‌ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. చేరిన వారిలో మండల బీఆర్‌ఎస్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్థి ముద్దసాని వెంకన్నగౌడ్, సీనియర్ నాయకుడు నిమ్మరెడ్డి నర్సి రెడ్డి, అంబోజు యాదయ్యలు ఉన్నారు. వీరికి బీర్ల ఐలయ్య కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్‌గుప్తా, పల్లెర్ల ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, వస్తుపుల ఎల్లయ్య, లోడి రాజశేఖర్, నవీన్, రాజు, మచ్చగిరి, కిరణ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



ఆత్మకూరు మండలం పల్లెర్ల గ్రామంలో జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ 2006 -2007 పూర్వ విద్యార్థులు వారి స్నేహితురాలు నోముల సునీత భర్త రవి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు రూ.71వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లోడి నరేష్, వస్పరి కృష్ణ, శివరాత్రి రాజశేఖర్, వస్తుపుల్ల స్వామి, బొల్లెపల్లి ఉమేష్, ముద్దికుంట సుభాష్‌లు, 2006 -2007 పదవ తరగతి జడ్పీహెచ్ఎస్ పల్లెర్ల విద్యార్థులు అందించిన మొత్తాన్ని నోముల సునీతకు వారి పిల్లలకు అందజేశారు.

# యాదాద్రీషుడికి వెండి పళ్ళెం సమర్పణ

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి ఆలయానికి 552 గ్రాముల వెండి పళ్ళాన్ని విరాళంగా అందజేశారు. ఆలయ ఏఈవో రఘు చేతికి యాదగిరిగుట్టకు చెందిన గౌలికర్ శ్యామ్‌లాల్ కుటుంబసమేతంగా ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆలయ అధికారులు స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

# ఘనంగా విజయదశమి మహోత్సవ వేడుకలు

**-మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు,**

*మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 24 ప్రభాతవార్త*

తెలంగాణలో అతిపెద్ద పండుగ విజయదశమి మహోత్సవ వేడుకలను మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దసరా వేడుకలను సాంప్రదాయ బద్దంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తొమ్మిది రోజులుగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను, బతుకమ్మ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ప్రజలు దసరా ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. షమి వృక్షం వద్ద ప్రత్యేక పూజలు జరిపి పాలపిట్టను చూసి అనుబంధ పరవశులయ్యారు. మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపు మైదానంలో ఏర్పాటు చేసిన ఉత్సవ వేడుకల్లో రావణాసుర దహనాన్ని ఎమ్మెల్యే భాస్కర్‌రావు, మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌లు కలిసి నిర్వహించారు. పట్టణాల నుండి, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బంధువులతో పల్లెల్లోని ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం నెలకొని అనందోత్సవాల మధ్య దసరా వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ఉత్సవ కమిటి అధ్యక్షులు యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి రేపాల పురుషోత్తంరెడ్డి, ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ, మిల్లర్స్ రాష్ట్ర నాయకులు కర్నాటి రమేష్, అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, ఉత్సవ కమిటి సభ్యులు పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, చిల్లంచర్ల అభి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నూకల హన్మంతరెడ్డి, అన్నభీమోజు నాగార్జునాచారి, ఇంజం శ్రీధర్, లక్ష్మినారాయణ, బిజెపి రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు, అసెంబ్లీ కన్వీనర్ రతన్‌సింగ్‌నాయక్, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, కౌన్సిలర్ చిలుకూరి రమాదేవిశ్యామ్, రమణారావు, సత్యప్రసాద్, చల్లభట్ల సీతారాంరెడ్డి, చిల్లంచర్ల అభి తదితరులు పాల్గొన్నారు.




## రామన్నగూడెం తండాలో దారుణ హత్య

**-ఆస్తికోసం తల్లి కొడుకులు కలిసి హత్య చేసిన వైనం**

*తుంగతుర్తి, అక్టోబర్ 24 ప్రభాతవార్త:*

మండలంలోని రామన్నగూడెం తండాకు చెందిన భూక్యా హర్జ తండ్రి గణ ్య(49) అను అతనికి, అతని భార్య భూక్యా కైకాకు భూమి, అప్పులకి సంబందించిన విషయాలలో గత కొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయి. గత నాలుగు నెలల క్రితం కైక తన భర్తతో గొడవపెట్టుకుని హైద్రాబాద్‌కు వెళ్లి తన కొడుకు భూకా ్య సురేష్ వద్దనే ఉంటున్నది. అట్టి గొడవలు మనస్సులో పెట్టుకుని తన భర్తను ఎలాగైనా చంపాలనే ఉద్దేశ్యంతో దసరా పండుగ సందర్భంగా కైకా, కుమారుడు సురేష్‌లు వారి ఉపాయం ప్రకారం హైద్రాబాద్ నుండి రామన్నగూడెంతండాకు వచ్చి రాత్రి మద్యరాత్రి, తెల్లవారుజామున భూక్యా హర్జ గాఢ నిద్రలో ఉన్నది చూసుకుని అతని భార్య కైకా, కొడుకు భూక్యా సురేష్ తమ ఇంటిలో ఉన్న కత్తిపీట తీసుకుని తలపై పలుమార్లు కొట్టి చంపి, కత్తి పీట అక్కడే పడేసి పారిపోయినారని హర్జ తమ్ముడు భూక్యా సుందర్ ఫిర్యాదు మేరకు స్థానిక సిఐ బ్రహ్మమురారి కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని తెలిపారు.

## గంధమల్ల గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన యువకులు

*తుర్కపల్లి, ప్రభాతవార్త :*



తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో శివాజీ యూత్, శ్రీకృష్ణ యూత్, ఫ్రెండ్స్ యూత్, ఆదర్శ యూత్ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ .. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సేవా కార్యక్రమాలను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలుగల వెంకటేశ్వర్లు, బొత్తా రాములు, పెద్దగళ్ళ కిష్టయ్య, కుంభం వెంకటేష్, సుధగాని కిరణ్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు జినుకల ఎల్లేష్, కూకట్ల శ్రీకాంత్, ఆవుల క్రిష్ణమూర్తి, బోలు దయానంద్, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తా రాంరెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే నోముల భగత్

*పెద్దవూర, అక్టోబర్ 24 ప్రభాతవార్త:*

మండల కేం ద్రంలోని గుత్తా రాంరెడ్డి అనారోగ ్య కారణంగా మరణించడంతో మంగళవారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ వారి నివాసానికి వెళ్లి పార్థీవ దేహానికి పూలమాలవేసి, నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారివెంట స్థానిక సర్పంచ్ నడ్డి లింగయ్యయాదవ్, కర్నాటి వెంకట ొరెడ్డి, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు అబ్బాస్, నడ్డి సత్యం, కర్నాటి వినోద్‌రెడ్డి, కర్నాటి శ్రీకాంత్‌రెడ్డి, కర్నాటి జాన్‌రెడ్డి, షరీఫ్, ఊర సైదులు, కోట వెంకటయ్య, రావుల ఎల్లయ్య, రమేష్‌గౌడ్, కోట సతీష్ తదితర ముఖ్య నాయకులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## మండల వ్యాప్తంగా దసరా పండుగ వేడుకలు

*మోటకొండూర్ ప్రభాతవార్త:*

మోటకొండూర్ మండల వ్యాప్తంగా సోమవారం దసరా పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. అమ్మవారి పూజా కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆనందోత్సహాల మధ్య పండుగను మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో నీ ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. జమ్మిచెట్టుకు పూజ నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## ఘనంగా ముగిసిన దేవీ నవరాత్రి ఉత్సవాలు

*మోటకొండూర్,అక్టోబర్ 24, ప్రభాతవార్త :*



విజయదశమి పండుగ సందర్భంగా నిర్వహించే దేవీనవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిసాయి. హనుమాత్ యూత్ ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కుంకుమార్చన, హోమాలు నిర్వహించారు. ప్రతి రోజు వేదపండితులు మణికంఠ శర్మచే పూజలను నిర్వహించారు. మంగళవారం కోలాటంలో భజనలతో అంగరంగవైభవంగా అమ్మవారిని గంగమ్మ ఒడికి చేర్చారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు గ్రామ ప్రముఖులు, గ్రామ ప్రజలు శోభయాత్రలో పాల్గొన్నారు.




## సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తి మార్గాన్ని అలవర్చుకోవాలి

*వెంకటాద్రిపాలెం(మిర్యాలగూడరూరల్), అక్టోబర్ 24 ప్రభాతవార్త*



సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తి మార్గాన్ని అలవర్చుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెంలో మంగళవారం శ్రీకనకదుర్గ అమ్మవారి దేవాలయంలో దేవీనవరాత్రుల ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ అమ్మవారి నవరాత్రుల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం సంతోషకరమన్నారు. ప్రజలంతా ఐకమత్యంతో సంస్కృతి సంప్రదాయాలకు ప్రాధాన్యతనిచ్చి భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బారెడ్డి అశోక్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గడగోజు ఏడుకొండలు, బచ్చులకూరి శ్రీనివాస్, చిన్నం రమేష్, కొత్త వెంకటేష్, కొత్త శ్రీను, కొత్త రవి, వీరబాబు, బాబి, రావులపెంట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విజయదశమి వేడుకలు

*వేములపల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త:*



చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దేశవ్యాప్తంగా నిర్వహించుకునే విజయదశమి దసరాపండుగను సోమవారం వేములపల్లి మండల వ్యాప్తంగా ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలతో కలిసి సాముహిక ర్యాలీతో జమ్మిచెట్టు వద్దకు వెళ్లి జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శమశమేయతే పాపం శత్రునామ వినాశనం అంటూ జమ్మిచెట్టు చుట్టూ తిరుగుతూ తమ కోరికలు కాగితం మీద రాసి పాలపిట్ట దర్శనం చేసుకుని జమ్మిచెట్టు చుట్టూ తిరుగుతూ తమ కోరికలు కాగితం మీద రాసి పాలపిట్ట దర్శనం చేసుకుని జమ్మిచెట్టు ఆకును ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకుని దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా విజయదశమి వేడుకలు

*వేములపల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త:*

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దేశవ్యాప్తంగా నిర్వహించుకునే విజయదశమి దసరాపండుగను సోమవారం వేములపల్లి మండల వ్యాప్తంగా ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలతో కలిసి సాముహిక ర్యాలీతో జమ్మిచెట్టు వద్దకు వెళ్లి జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శమశమేయతే పాపం శత్రునామ వినాశనం అంటూ జమ్మిచెట్టు చుట్టూ తిరుగుతూ తమ కోరికలు కాగితం మీద రాసి పాలపిట్ట దర్శనం చేసుకుని జమ్మిచెట్టు చుట్టూ తిరుగుతూ తమ కోరికలు కాగితం మీద రాసి పాలపిట్ట దర్శనం చేసుకుని జమ్మిచెట్టు ఆకును ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకుని దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

# మంత్రి అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి: నకరికంటి వెంకన్న

పెన్‌పహాడ్, అక్టోబర్ 24, (ప్రభాతవార్త):

బీఎస్పీ పార్టీ అభ్యర్థి ఒగ్గే జానయ్య యాదవ్‌పై రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని బీఎస్పీ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు నకరికంటి వెంకన్న, మండల అధ్యక్షులు బీమ్పంగి నాగరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఎస్పీ పార్టీతో ఓటమి తప్పదని బావించిన మంత్రి బహుజనులకు రాజ్యాధికారం దక్కుతుందనే అక్కస్తోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అధికారింలో ఉండి దళితులకు దళిత బంధిస్తానని మోసం చేసినందుకు బీఆర్ఎస్ పార్టీ సిగ్గుతో తలవంచుకోవాలన బిఎస్‌పికిఇ దళితులు అమ్ముడుపోతున్నారని చెప్పడం మంత్రి నిదర్శమని ఈ వ్యాఖ్యలు మానుకోకపోతే ఎన్నికల్లో ప్రతి గ్రామంలో మంత్రిని బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో అడ్డుకుంటామని తెలిపారు. అనంతరం వివిధ కార్యకర్తలు పార్టీలో చేరగా కండువకప్పి ఆహ్వానించారు. ఈ



కార్యక్రమంలో నాయకులు, కొండమీది బుచ్చిబాబు, రణపంగ శ్రవణ్‌పూలే, ఒగ్గు వెంకన్న, రణపంగ రాజేష్, శాంసన్, నరేష్, మురళి, వినయ్, దుర్గ ప్రసాద్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ కరపత్రాల ఆవిష్కరణ

మునగాల, అక్టోబర్ 24, (ప్రభాతవార్త):

మండల పరిధిలోని కలకోవ గ్రామంలో మహజన నేత మందకృష్ణ నాయకత్వంలో వచ్చేనెల 7న హైదరాబాద్‌లో లక్షలాదిమంది మాదిగలతో ఎస్సీ వర్గీకరణ సాధనకై జరిగే మాదిగల విశ్వరూప బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాలను మంగళవారం మునగాల మండలం, ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ కలకోవ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ కోదాడ నియోజకవర్గ ఇంచార్జి ఏపూరి రాజు మాదిగ మాట్లాడుతూ మాదిగ, మాదిగ ఉపకులాల 29 సం, చిరకాల స్వప్నంచ అయిన ఎస్సీ వర్గీకరణను సాధించుకొనుటకు హైదాబాద్‌లో జరిగే విశ్వరూప బహిరంగ సభలో మాదిగ పల్లెల్లో ఉన్న యావత్ మాదిగ జాతినిఇ ప్రచారం చేస్తూ సిద్ధం చేస్తున్నామన్నారు. పార్లమెంట్‌లో ప్రతిపక్ష హోదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీతో పాటు మిగిలిన పార్టీలు కేంద్రంలో ఉన్న బిజేపీ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి వచ్చే పార్లమెంట్



సమావేశాల్లోనే చట్టబద్ధ కల్పించేలా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ నెల 26న సూర్యాపేట జిల్లా కేంద్రంలో 10వ వార్డులో జరిగే ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ జిల్లా సన్నాహక సదస్సుకు అధికారనాయకులు మందకృష్ణ మాదిగ విచ్చేయడం జరుగుతున్నది కాబట్టి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున మాదిగలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

త్రిపురారం,24అక్టోబర్,(ప్రభాతవార్త):



మండల కేంద్రానికి చెందిన బైరు సోవమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ మంగళవారం కుటుంబాన్ని పరామర్శించి, మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట రైతుబంధు సమితి జిల్లా సభ్యులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, అవిరెండ్ల సైదులు,బైరం కృష్ణ,బైరం సురేష్,తదితరులు ఉన్నారు.

## ఘనంగా చండీహోమం

త్రిపురారం,24అక్టోబర్,(ప్రభాతవార్త):



దసరా పండుగను పురస్కరించుకుని నిర్వహించే దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని మర్రిగూడెం గ్రామంలో మంగళవారం అమ్మవారు రాజరాజేశ్వరిగా భక్తులకు అభయప్రదానం గావించారు. ఈ సందర్భంగా గురుస్వామి వలిశెట్టి వీరభద్రయ్య ఆధ్వర్యంలో ఘనంగా చండీహోమ క్రతువు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బాల్ది పద్మ శ్రీనివాస్,భవాని దీక్ష మాలధారణ స్వాములు బిట్టు ,శేఖర్, గండె సైద య్య, వెంకటయ్య,సుంకరి సంజీవ,తదితరులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరి దేవిగా కనకదుర్గ

పెన్‌పహాడ్, అక్టోబర్ 24, (ప్రభాతవార్త):



దేవి నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కనకదుర్గ అమ్మవారు మంగళవారం రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మండల పరిధిలోని లింగాల గ్రామంలోని శ్రీ కనకదుర్గ దేవాలయంలో వేద పండితులు ఇరువంటి సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో ఆదివారం మహ చండీ హోమం నిర్వహించారు. సోమవారం కనకదుర్గదేవి మైన సురమర్దిగా భక్తులకు దర్శనం ఇచ్చినట్లు తెలిపారు. మహభిషేకం, కుంకుమ పూజలు, ప్రసాద వినియోగం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటిరెడ్డి శ్రీ వాసవి దంపతులు, సర్పంచ్ మామిడి వెంకన్న, ఆలయ కమిటీ సభ్యులు, మాలధారణ స్వాములు, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విజయదశమి వేడుకలు

మోతె, అక్టోబర్ 24, (ప్రభాతవార్త):

దసరా పండుగను మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ దేగల వెంకటేశ్వర్లు షమీ పూజ నిర్వహించారు. పాలపిట్టను చూసేందుకు డప్పు చప్పులతో ఊరేగింపుగా, చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా జమ్మి వద్దకు చేరుకొని, అనంతరం పాలపిట్టను తిలకించారు. ప్రతి ఒక్కరు ఒకరికొకరు దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త

## 84 వేలకు అమ్మవారి చీర వేలంపాట

పెన్‌పహాడ్, అక్టోబర్ 24, (ప్రభాతవార్త):



మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా ఉత్సవాలు ముగింపు సందర్భంగా అమ్మవారిఇ చీరను సర్పంచ్ చిట్టు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన చెరుకుపల్లి సావిత్రమ్మ రూ. 84 వేలతో వేలంపాటపాడి చీరను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు భక్తి బావం కలిగి ఉండాలన్నారు. అనంతరం సావిత్రమ్మను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ మల్లెపల్లి కరుణాకర్, చెరుకుపల్లి నాగేశ్వరరావు, ధనలక్ష్మీ, మల్లెపల్లి వీరభద్రయ్య, ఆర్తి కోటయ్య, చెరుకుపల్లి నవీన్, పద్మ, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలి

పెన్‌పహాడ్, అక్టోబర్ 24, (ప్రభాతవార్త):



నవంబర్ 7న హైదరాబాద్‌లో నిర్వహించే విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని మాదిగ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర కోశాదికారి చింత జాన్ విల్సన్, ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చింత వినయ్‌బాబు, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి పుట్టల మల్లేష్ అన్నారు. సభకు సంబంధించిన కరపత్రాలను మండల కేంద్రంతో పాటు, దూపహాడ్ గ్రామాల్లోని మంగళవారం కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఈఎఫ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో విశ్వరూప మహాసభ నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభకు సంబంధించిన రథయాత్ర ఈ నెల 26న సూర్యాపేట జిల్లా పిల్లలమర్రికి చేరుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి కొండేటి గోపి, నాయకులు తరాల కిరిటీయాదవ్, ఒగ్గు ప్రవీన్, గుగ్గిళ్ల శాంసన్, సైదయ్య, యాకుబు, కిరణ్, కళ్యాణ్, రాజ్, యశ్వంత్, శ్రీదర్, నాగరాజు, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మునగాల, అక్టోబర్ 24, (ప్రభాతవార్త):



గుర్తుతెలియని వ్యక్తి బైకుని ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిదిలోని బరకత్‌గూడెం గ్రామంలో చోటు చే సుకుంది. మంగళవారం బకరత్ గూడెం గ్రామానికి చెందిన నారగాని వెంకన్న తండ్రి గురువయ్య వయసు 40 సం, వ్యవసాయ పొలానికి నీళ్లు పెట్టడం కోసం తన మోటార్ సైకిల్‌పై గ్రామ శివారులో గల కెనాల్ వద్దకు వచ్చేసరికి గుర్తు తెలియని వాహనం తన వాహనాన్ని అతివేగంగా అజాగ్రత్తగా నడువుతున్న బైకును వెనుక నుండి ఢీ కొట్టగా అట్టి ప్రమాదంలో నుదుటిమీద కుడి, ఎడమ తొడల మీద బలమైన రక్త గాయాలు, ఇతర చోట్ల గోకుడు గాయాలయ్యి అక్కడిక్కడే చనిపోయాడు. ఇట్టి విషయంలో భార్య నారాగాని లలిత వైఫ్ ఆఫ్ వెంకన్న వయసు 35 సంవత్సరాలు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంబించిందని ఎస్ఐ తెలిపారు.

# ఘనంగా దసరా పండుగ వేడుకలు

సైదాపూర్, ప్రభాత వార్త:

సైదాపూర్ మండలంలోని వెన్కెపల్లి గ్రామంలో సోమవారం బతుకమ్మ బండ వద్ద గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేష్ ఆధ్వర్యంలో దుర్గామాత పూజలు నిర్వహించి ఆనందంగా జమ్మిని ఒకరినొకరు పంచుకుని అంగరంగ వైభవంగా దసరా పండుగ వేడుకలు జరుపుకున్నారు. అనంతరం రావణుడిని దహన కార్యక్రమాన్ని నిర్వహించి అందులో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భరత నాట్యం, కొలాటాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కొండ గణేష్ మాట్లాడుతూ.... ఈ దసరా పండుగ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు మన అందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఆరోగ్యం, ఉప సర్పంచ్ కొత్త మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి జక్కి తిరుమల,



వార్డు సభ్యులు దుంపేటి ఆంజనేయులు, ఈరాల శ్రీనివాస్, గడ్డం శేఖర్, పల్లెమీది కుమారస్వామి, కనుకుంట్ల రమ రాజు, కొత్త లక్ష్మి, మునిపాల సమత, సుంక ఉమ ఆంజనేయులు, కారోబార్ గడ్డం రమేష్, గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని డిజె పాటలకు కోలాటాలు వేశారు. గ్రామ ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓబులాపూర్ లో పేకాట శిబిరంపై పోలీసుల దాడి

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం ఓబులాపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న శిబిరంపై మంగళవారం రాత్రి మల్యాల పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న ఓబులాపూర్ గ్రామానికి చెందిన బండి అశోక్, కాటేపల్లి మహిపాల్ రెడ్డి, జగిత్యాలకు చెందిన రాము వద్ద 8100 రూపాయలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ తీగల అశోక్ తెలిపారు.

# మల్యాలలో దసరా వేడుకల్లో ఎస్ఐ కి స్వల్ప గాయం

మల్యాల, ప్రభాత వార్త:



విజయదశమి సందర్భంగా మల్యాల మండల కేంద్రంలో శమి పూజ సందర్భంగా బందోబస్తు నిర్వహిస్తున్న మల్యాల ఎస్ఐ కుమారస్వామికి స్వల్ప గాయం అయ్యింది. సాంప్రదాయ రీతిలో షమీ పూజ సందర్భంగా మేకపోతు కత్తితో బలి తీసే సందర్భంలో కత్తికి ఉన్న రక్తంతో బొట్టు పెట్టుకునే క్రమంలో ఎటువంటి తోపులాట, ఘర్షణ కాకుండా మల్యాల ఎస్ఐ కుమారస్వామి ప్రజలను సముదాయించే క్రమంలో ఆయన చేతి వేలికి చిన్న గాయమైంది. ఇదిలా ఉండగా దసరా సందర్భంగా మండలంలో సోమవారం జమ్మి పూజ జరిపిన అనంతరం ఒకరికొకరు జమ్మి ఆకు తెచ్చుకుని తమ ప్రేమానుబంధాలను చాటుకున్నారు.

# ఘనంగా విజయదశమి వేడుకలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాలలో విజయదశమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని జంబిక దేవత జమ్మి చెట్టుని ఏర్పాటు చేసి జగిత్యాల ఆర్డీవో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం జంబి ఆకు స్వీకరించి ఒకరికొకరు దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం పట్టణంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో విజయదశమి సందర్భంగా స్థానిక గడియారం దగ్గర గల ధర్మస్థలిలో జరిగిన ధ్వజారోహణ కార్యక్రమం.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షులు జిట్టవేణి అరుణ్ ధ్వజారోహణ చేశారు.ఈ సందర్భంగా విహెచ్‌పి గౌరవ అధ్యక్షులు వెంకట రాజిరెడ్డి మాట్లాడుతూ విజయదశమి జమ్మి చెట్టు యొక్క పాలపిట్ట యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేశారు.తర్వాత మన ధర్మస్థలి నాటినుండి ఈరోజు వరకు ఇక్కడ ద్వాచారోహణ జరుగుతుందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్,కోశాధికారి మామిడాల రాములు,నగర ప్రఖండ ప్రముఖ శ్రీధర్,భూమేష్,తౌటు రామచంద్రం,ఆర్ఎస్ఎస్ సభ్యులు,భారత్‌సురక్ష సమితి సభ్యులు,బిఎమ్ఎస్ సభ్యులు,సామాజిక సమరసిత సభ్యులు,హిందూ వాహని సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండువగా విజయదశమి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త

పవిత్ర ఆశ్వయుజ శుద్ధ దశమి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంతో పాటూ మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు దసరా వేడుకలను సోమవారం కనుల పండువగా జరుపుకున్నారు. పట్టణంలోని అతిపురాతన ఆలయమైన శ్రీవేంకటేశ్వరాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో, పట్టణ శివారులోని జంబి గద్ద వద్ద గల జంబిచెట్టు వరకు స్వామివారు



అశ్వవాహనంపై చేరుకొనిఆయుధ, శమీపూజలు చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు "శమి శమయతే పాపం... శమి శత్రు వినాశనం.... అర్జునస్య ధనుర్ధారీ.... రామస్య ప్రియదర్శినే...." అంటూ జమ్మి ఆకులను ఒకరికొకరు ఇచ్చుకుంటూ ఆలింగనం చేసుకొని విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. భక్తులు నూతన వ స్త్రాలను ధరించి, పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో బారులు తీరి శ్రీపద్మావతి, గోదాదేవి సమేత శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ వేడుకల్లో కోరుట్ల ఎమె ్మల్యే దంపతులు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు -సరోజనలు, బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌లు పాల్గొని పూజలు నిర్వహించుకున్నారు. దసరా సందర్భంగా పట్టణంలోని ఆలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి. అనంతరం కౌరవులపై పాండవుల విజయానికి గుర్తుగా నిలిచిన జమ్మి చెట్టు ఆకులను కోసి ఒకరినొకరు పంచుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా గత 9రోజులుగా జరుగుతున్న దుర్గా నవరాత్రోత్సవాల ముగింపు ఉద్వాసన పూజలతో నవరాత్రులు ముగిసాయి. స్థానిక గడిబురుజు ప్రాంతంలో మహిషి సంహరణ చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై కిరణ్‌కుమార్ నేతృత్వంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు.

# ధర్మపురి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎస్.కుమార్ ఎంపిక పట్ల హర్షం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ధర్మపురి నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎస్.కుమార్ నియామకం పట్ల బిజెపి శ్రేణు లు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.బిజెపి అధిష్టానం రాష్ట్రం లో ఎమ్మెల్యే అభ్యర్థుల్లో మొదటి దపలోనే ఎస్.కుమార్ పేరు ప్రకటించిన విషయం తెలిసిందే.కాగా ధర్మపురి బిజెపి టికెట్‌కై ఆశావాహులు వివేక్ వెంకటస్వామి ,ఖ్యాతం వెంకట రమణ,డాక్టర్ లక్ష్మణ్,కన్నం అంజయ్యలు టికెట్ కోసం ప్రయత్నాలు చేసినప్పటికీ అధిష్టానం ఎస్.కుమార్ పేరు ప్రకటించింది.దీంతో నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు.పూర్తిపేరు సొగలా కుమార్,ఎస్సీ మాల,53 పెద్దపల్లి,ఎల్ఎల్ఎమ్,ఎల్ఎల్‌బి,ఎంఎ,ఎంసిజె,బిసిజె,బిఎ చేశారు.2021లో బిజెపి జాతీయ కార్యదర్శి,జాతీయ ఎస్సీ మెర్చా,భాజాపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,ఎంపిగా,ఎమ్మెల్యేగా మున్సిపల్ ఎన్నికల్లో కూడా పోటీ చేశారు.

# కోరుట్ల నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా

## ధర్మపురి అరవింద్ నియామకం పట్ల బిజెపి శ్రేణులు హర్షం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



కోరుట్ల నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపి ధర్మపురి అరవింద్‌ను అధిష్టానం ప్రకటించడం పట్ల కోరుట్ల బిజెపి శ్రే ణు లు ,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కాగా రాష్ట్రంలో అధిష్టానం మొదటి దఫాలోనే బిజెపి అభ్యర్థులను ప్రకటించడం అందులో కోరుట్ల నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా ధ ర్మపురి అరవింద్‌ను ఎంపిక చేశారు.ఈ నేపథ్యంలో కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్‌కై ఆశావాహులు డాక్టర్ జెఎన్ వెంకట్,సాంబారి ప్రభాకర్,సురభి నవీన్,ఆకుల లింగారెడ్డి,వైద్యులు చిట్నేని రఘు టికెట్ ఆశించారు.కాగా అధిష్టానం ఎంపి అరవింద్‌కు టికెట్ కేటాయించడంతో బిజెపి పార్టీ నాయకులు శ్రేణులు కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు.అరవింద్ వయస్సు 47 సంవత్సరాలు,ఇద్దరు కొడుకులు,కులం ఓబిసి,చిరునామా బంజా హైదరాబాద్ 164ఎ రోడ్డు నెం.12,ప్రస్తుత చిరునామా 15,బల్వంత్‌రాయ్ మెహతా లేన్ న్యూఢిల్లీ -1.

# మానకొండూర్‌లో గెలుపు రసమయిదే

## - బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి

తిమ్మాపూర్,ప్రబాత వార్త:

మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖఅద్యక్షులు పొన్నం అనిల్ గౌడ్ ఆద్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి హజరై మట్లాడుతూ నవంబర్ 30న జరిగే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీ కార్యకర్తలు పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని,ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ,అబివృద్ధి పనులను ప్రజలకు తెలియజేయాలని తెలిపారు.రానున్నఎన్నికల్లో మానకొండూర్‌లో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అత్యధిక మెజార్టీతో విజయం సాదిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలోసర్పంచ్ మేడి అంజయ్య,ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్,ఆత్మకమిటీ చైర్మన్ పాశం అశోక్ రెడ్డి ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీలో 99,000 పట్టివేత

రామగిరి-ప్రభాతవార్త

రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్వచర్ల వద్ద రామగిరి ఎస్సై ఆద్వర్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎన్నికల కోడ్ ప్రకారం ఎటువంటి ఆధారాలు లేకుండా మంథని మండలం,లక్కేపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి దగ్గర 99,000 వేల రూపాయల నగదు సరైన ధ్రువ పత్రాలు లేకుండా తీసుకోని పోవుచుండగా వాటిని జప్తు చేయడం జరిగిందని రామగిరి ఎస్సై కటికే రవి ప్రసాద్ తెలిపారు.తర్వాత అట్టి రూపాయలను సంబంధిత అధికారులకు తగు చర్యల నిమిత్తం పంపడం జరిగిందన్నారు.ఎన్నికల నియామవళి ఉల్లంఘించిన వారిపై తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

రామగిరి-ప్రభాతవార్త

రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని పన్నూర్ ఎక్స్ రోడ్ వద్ద సోమవారం గుర్తుతెలియని ఆటో ఢీకొని లొంక కేసారం గ్రామానికి చెందిన కారుపాకల సదయ్య(40) తండ్రి ఎల్లయ్య మృతిచెందాడు.తెనుగు కులానికి చెందిన సదయ్య తన మోటర్ సైకిల్ పై బేగంపేట గ్రామంలోని తన అత్తగారింటికి వెళ్తుండగా సాయంత్రం సమయంలో గుర్తుతెలియని ఆటో ఢీకొట్టగా తలకు తీవ్ర రక్త స్రావం జరుగగా,వెంటనే చికిత్స నిమిత్తం గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా డాక్టర్ల సూచనలపై మెరుగైన వైద్యం కొరకు హైదరాబాద్ కు తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయాడు.మృతుని తల్లి కారుపాకల రాజమ్మ (70) ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చయనైనదని రామగిరి ఎస్సై తెలిపారు.

# బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన మైనార్టీ ఉపాధ్యక్షుడు ఆమేర్

కోరుట్ల, ప్రభాతవార్త

కోరుట్ల నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ముస్లింలను బీఆర్ఎస్ పార్టీ మోసం చేస్తుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు కోరుట్ల పట్టణ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.ఆమేర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి బీఆర్ఎస్ పార్టీలో కీలకపాత్ర పోషిస్తూ పార్టీకి కట్టుబడి పనిచేస్తున్నానన్నారు. మైనార్టీలకు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అన్యాయాలను చూసి తట్టుకోలేక పార్టీకి రాజీనామా చేస్తున్నానని, బీఆర్ఎస్ నుండి సొంతగూటికి వెళ్లిపోతానన్నారు.

# అంబరాన్నంటిన దసరా సంబరాలు

## భక్తి శ్రద్ధలతో శమీ పూజలు

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 24 (ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం, పట్టణంలో దసరా సంబరాలు అంబరాన్నంటాయి. ఆలయాలన్నీ జనసం ద్రమైనాయి. విజయదశమి వేడుకల్లో భాగంగా అత్యంత వైభవంగా జమ్మిచెట్టుకు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. వేకువజామున ప్రజలు చిన్నా పెద్ద అనే తారతమ్యం లేకుండా పుణ్యస్నానాలు చేసి, నూతన వస్త్రాలు ధరించి దసరా వేడుకల్లో అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. నేరేడుచర్ల పట్టణంలోని శ్రీవిజయదుర్గ ఆలయం, అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరాలయాలలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు జరిగే వేదికలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జమ్మిచెట్టుకు అర్చకులు మొలుగు శ్రీనివాసాచార్యులు, ఉగ్రదండి శివప్రసాదశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శమీ శమీయతే పాపం, శమీ శత్రు వినాశనం, అర్జునస్య ధనుర్ధారీ, రామస్య ప్రియదర్శనం శ్లోకం రాసి ఉన్న పత్రాలపై ప్రజలు తమ కోరికలను రాసి జమ్మిచెట్టు వద్ద ఉంచారు. వేద పండితుల పూజల అనంతరం ఆ జమ్మిఆకును పోటీలు పడి తెంపుకొని ప్రజలు ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకొని ఒకరినొకరు హత్తుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందడోలికల్లో తేలియాడారు. దసరా పర్వదినం సందర్భంగా అన్ని ప్రముఖ ఆలయాలు భక్తులతో



కిటకిటలాడాయి. ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి వారి వారి ఇష్టదైవాలను దర్శిం చుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ కమిటి చైర్మన్లు కొణతం ఆదిరెడ్డి, రాచకొండ రామకోటేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, చిన వెంకటరెడ్డి, కొణతం సత్యనారాయణరెడ్డి, కొణతం కృష్ణారెడ్డి, పులిజాల వెంకటరమణారావు, రాచకొండ రామ్మోహన్‌రావు, గుర్రం మార్కండేయులు, వల్లంశెట్ల రమేష్‌బాబు, బచ్చలకూరి ప్రకాష్, కె.సూరిబాబు, చిత్తలూరి సైదులు, ఆరెకృష్ణారెడ్డి, పాల్వాయి రమేష్, చెరుకుపల్లి కిశోర్, బొడ్డుపల్లి సుందరయ్య, ఇంజమూరి రాములు, ఆకారపు వెంకటేశ్వర్లు, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, వజ్రం శేఖర్, వినాయకరావు, నోముల మల్లేశం, రాచకొండ రామచంద్ర, ఇనపాల పిచ్చిరెడ్డి, గుండా సత్యనారాయణ, చల్లా ప్రభాకర్‌రెడ్డి, కందిబండశ్రీనివాసరావు, వీరవల్లి శ్రీలత, కొత్త లక్ష్మణ్, ఉరిమల్ల రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రెండు రోజులు శమీపూజ ఉత్సవములు

మేళ్ళచెరువు అక్టోబర్ 24 (ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో తరతరాలుగా వస్తున్న ఆచారం ప్రకారం విజయదశమి దసరా శమీపూజ ఉత్సవములు రెండు రోజులపాటు అత్యంత వైభవంగా జరిగాయి. మంగళవారం శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయప్రాంగణంలో జమ్మిచెట్టు వద్ద శమీపూజలు జరిగాయి. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జమ్మిచెట్టు వద్దకు శ్రీవెంకటేశ్వరసా ్వమివారిని రథంలో ఊరేగింపుగా జమ్మిచెట్టు వద్దకు చేరుకొని శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన శమీ పూజలు జరిగాయి. గ్రామ పురవీధుల్లో, మేళతాళములతో, భజన కోలాటములతో, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో శివపార్వతుల రథోత్సవం, శ్రీలక్ష్మి వెంకటేశ్వరుల రథోత్సవ కార్యక్రమాలు కన్నులపండువగా జరిగాయి. ఈ



సందర్భంగా విశేష అభిషేకములు, అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. భక్తులందరికీ పవిత్రమైన జమ్మఆకును, తీర్థప్రసాదములను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, వర్రా వెంకటరెడ్డి, కార్యనిర్వాహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, మృత్యుంజశాస్త్రి, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణ్‌శర్మ, ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు రాజీనామా

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 24 (ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని చింతలపాలెం మండలం తమ్మవరం గ్రామ ఎంపిటిసి మారుడి సైదమ్మ మోహన్‌రెడ్డితోపాటు ఆ గ్రామానికి చెందిన పలువురు నాయకులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మధిర ప్రతాప్‌రెడ్డి, దాసా నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో హుజూర్‌నగర్‌లో ఎంపి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే నియంతృత్వ విధానాలు, అవినీతిని ఎదిరించి పార్టీలో చేరిన వారందరినీ అభినందిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే అవినీతిపై విచారణ జరిపిస్తామన్నారు. మేళ్లచెరువులో ఎన్నో



గ్రామాలు కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి జరిగాయని అన్నారు. పార్టీలో చేరిన వారందరికీ తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ మల్‌రెడ్డి ఆదిలక్ష్మి, గుజ్జుల వెంకటరెడ్డి, గుజ్జుల శ్రీనివాసరెడ్డి, పాలెం వెంకటరెడ్డి, సామల గురవారెడ్డి, నాగిరెడ్డి, వీరారెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మల్‌రెడ్డి వీరారెడ్డి తదితరులున్నారు.

# వైభవంగా జమ్మిపూజ

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 24 (ప్రభాతవార్త

స్థానిక శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో మంగళవారం దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ప్రాతః కాలార్చన, విష్ణు, లక్ష్మీరామానుజ అష్టోత్తరాలు, తిరుప్పావై సేవాకాలం, నీరాజనం, మంత్రపుష్పం జరిగాయి. సాయంత్రం సీతా లక్ష్మణ సమేత రామచంద్రస్వామివారిని అశ్వవాహనంపై, ఆండాలమ్మ వారు సర్వస్వప్న వాహనంపై దేవాలయం నుండి జమ్మిపూజకు బయలుదేరారు. మంగళ వాయిద్యాలు, అర్చకుల వేద మంత్రాలతో స్వామివారిని స్థానిక బాలుర హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన జమ్మివృక్షం వద్దకు చేర్చారు. తర్వాత జమ్మి పూజ వైభవంగా నిర్వహించారు. పట్టణ పురవీధుల్లో స్వామివారిని



ఊరేగించి ఆలయానికి చేర్చారు. నీరాజనం, మంత్రపుష్ప క్రతువులు జరిపించి విచ్చేసిన పట్టణ ప్రముఖులకు, పెద్దలకు, మహిళలకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈవో గుజ్జుల కొండారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. జమ్మిపూజ ఆద్యంతం విద్యుత్ దీపాలతో సౌండ్ సిస్టమ్‌తో పరిసరాలు మార్మోగాయి. ఇట్టి కార్యక్రమంలో అర్చకులు నరసింహాచార్యులు, వెంకట నర్సింహాచార్యులు, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం

మాడ్గులపల్లి, అక్టోబర్ 24 (ప్రభాతవార్త:

మండలంలోని తోపుచర్ల గ్రామానికి చెందిన పాంపాటి సుగుణమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. మృతుని కుటుంబ సభ్యులను గ్రామపంచాయతీ సర్పంచ్ మంగ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు ప్రవాస భారతీయులు గడ్డం పురుషోత్తంరెడ్డి, సీనియర్ నాయకుడు యరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు గౌని నిరంజన్ పార్టీ శ్రేణులతో కలిసి పరామర్శించారు. మృతురాలి కుమారులు పాంపాటి శ్రీనివాస్, పాంపాటి యాదగిరి, పాంపాటి సోమయ్యలకు రూ.5వేల నగదు ఆర్థిక సహాయం అందజేశారు. వెంకటయ్య, శంకర్, సతీష్, ఆంజనేయులు, నాగరాజు, సురేష్, వార్డు సభ్యులు మంగ నాగరాజు, శ్రీనివాస్, రాచూరి యాదగిరి, అంజయ్య, రషీద్, అశోక్, దేవయ్య పాల్గొన్నారు.




# ఘనంగా శతచండీ యాగ మహోత్సవం

మేళ్ళచెరువు అక్టోబర్ 24 (ప్రభాతవార్త



స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయప్రాంగణంలో మంగళవారం దసరా శరన్నవరాత్రుల ముగింపు కార్యక్రమాల్లో భాగంగా శతచండీ మహాయాగ మహోత్సవం, మహా పూర్ణాహుతి, అన్న ప్రసాదవితరణ, పురవీధుల్లో భజన కోలాటములతో పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అమ్మవారి ఊరేగింపు ఉత్సవం కన్నులపండువగా సాగింది. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, భానుకిరణ్‌శర్మ, వేద పండితులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా సాయినాథుని సమాధి ఉత్సవం

మేళ్ళచెరువు అక్టోబర్ 24 (ప్రభాతవార్త

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో మంగళవారం సమాధి ఉత్సవములు, పుణ్యతిథి ఉత్సవములు, హారతులు, అభిషేకములు, భజనలు, పల్లకీసేవలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురేంద్రశర్మ, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ పోలియో దినోత్సవం

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 24 (ప్రభాతవార్త




నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ పోలియో దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా పోలియో వ్యాధిగ్రస్తులైన స్థానిక చందమల్ల సునీత అంబటి సైదులు, నాగమణిలకు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చల్లాప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పోలియో మహమ్మారి గతంలో చాలా మంది ఈ వ్యాధికి బాధితులై వారి ఆరోగ్యాలు సరిగా లేనందున ప్రభుత్వాలు ఈ వ్యాధిని అరికట్టడం జరిగింది. ఈ పోలియో వ్యాధి సమాజంలో ప్రజలు సరైన అవగాహన కలిగి ఉండి దీనిని నిర్మూలించాలి. లయన్స్‌క్లబ్ సేవామార్గంగా ప్రపంచంలో ఈపోలియో వ్యాధులను నిర్మూలిస్తూ పేద ప్రజలకు ఆరోగ్యరీత్యా ఈ విధంగా సేవలను అందిస్తుందన్నారు. జోన్ చైర్మన్ ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి, చార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి, మాజీ అధ్యక్షులు సుంకర క్రాంతికుమార్,కందిబండ శ్రీనివాస్, ఎంజెఎఫ్ లయన్ కె.శ్రీనివాసరెడ్డి, క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కర్రి సూర్యనారాయణరెడ్డి, క్లబ్ సభ్యులు జి.రంగారెడ్డి, వి.లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీవిజయదుర్గ ఊరేగింపు

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 24 (ప్రభాతవార్త

తెలంగాణ ప్రాంతంలో ఎక్కడ నిర్వహించని విధంగా విజయవాడలోని కనకదుర్గ అమ్మవారిని పోలి ఉండే విధంగా ఈనెల 15 నుండి 23 వరకు నిర్వహించిన దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల ముగింపు సందర్భంగా ఈనెల 25న బుధవారం నేరేడుచర్లలో అమ్మవారి ఉత్సవమూర్తి ఊరేగింపును నిర్వహించడానికి ఆలయ కమిటి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతినిత్యం అమ్మవారిని తొమ్మిది దేవతారూపాలుగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఊరేగింపు రథంపై అమ్మవారిని పూలమాలలతో అలంకరించి కోలాట ప్రదర్శన ద్వారా ఊరేగింపు చేశారు.

# స్కూల్ స్వీపర్ల బకాయి వేతనాలు చెల్లించాలి

మోత్కూరు ప్రభాతవార్త:

స్కూల్ స్వీపర్లు చెలించ వలసిన, జూలై, ఆగస్ట్ నెలల బకాయిలు వేతనాలు వెంటనే చెల్లించాలని, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మోత్కూరులో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ విద్యాసంస్థలకు అనుమతులను ఇస్తూ, ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తుందని, గతంలో మోత్కూరు మండలంలోనే వివిధ ప్రభుత్వ పాఠశాలలో దాదాపు ముప్పై ఆరుమంది స్వీపర్లుగా పని చేసేవారని, కానీ ప్రభుత్వ విధానాలతో కొన్ని పాఠశాలలు మూత పడగా, కొంత మంది స్వపర్లు పదవి విరమణ చేయడంతో, ప్రస్తుతం మండలంలో కేవలం ఐదుగురు మాత్రమే స్కూల్లలో స్వీపర్లుగా పని చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో స్వీపర్లును నియమించక పోవడంతో, పాఠశాలలు పరిశుభ్రత లోపించిందని, పిల్లలకు మంచినీరు, అనేక పనులకు స్వీపర్లు లేకపోవడంతో, ఉపాధ్యయులకు పని భారం పెరిగిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా, స్వపర్లు నియామకాలు చేపట్టాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రస్తుత వేతనం నాలుగు వేలు కాగా, వేతనాలు పెంచాలని, కోరుతూ రెండు నెలల సమ్మె నిర్వహించారని తెలిపారు. ప్రస్తుతం 1993లోపు పనిచేస్తున్న వారికి రూ.1625లు మాత్రమే ప్రభుత్వ వేతనం చెల్లిస్తున్నారని, వారిపట్ల ప్రభుత్వం కనికరించి, రెండు నెలల బకాయి వేతనాలు చెల్లించటంతో పాటు, వేతనాలు పెంచాలని. ఉద్యోగ భద్రత కల్పిస్తూ, స్వీపర్ల నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## భక్తి శ్రద్దలతో దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర

రాజాపేట ప్రభాతవార్త:



రాజపేట మండలంలో దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర మంగళవారం సాయంత్రం అత్యంత భక్తి శ్రద్దలతో చేపట్టారు. నిజరూప దర్శనంలో అమ్మవారు భక్తులకు ఆశీర్వదించగా ప్రత్యేక వాహనంలో నృత్యాలు చేసుకుంటూ పాటలు పాడుకుంటూ నిమజ్జన శోభాయాత్ర సాగింది. ఈ సందర్భంగా ప్రసాద వితరణ చేపట్టారు. రాజపేట ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ కూడలి వద్ద ఏర్పాటుచేసిన అమ్మవారి విగ్రహం దాత దాచేపల్లి శ్రీనివాస్ స్వరూప దంపతులకు ప్రత్యేకంగా సత్కారం చేసి కృతజ్ఞతలు చెప్పారు. వచ్చే ఏడాది విగ్రహాదాత అరిగే లక్ష్మినారాయణ అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## శ్రీ రామకృష్ణసాయి మందిరంలో జడ్జి దంపతులకు ప్రత్యేక పూజలు

రాజాపేట, ప్రభాతవార్త :



రాజాపేటలోని శ్రీరామకృష్ణ సాయి మందిరంలో వనపర్తి జడ్జి బండారి శ్రీలత బాలరాజు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. వరుసగా మూడు రోజులపాటు సద్దుల బతుకమ్మ దసరా మంగళవారం రోజులలో ఆలయాన్ని దర్శించుకుని దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు గావించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ అష్టోత్తర పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆకిరెడ్డి రమేష్ సరళ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సద్దుల బతుకమ్మ దసరా పుజల్లో జడ్జి పాల్గొన్నారు.

## వృద్ధులకు అంబేద్కర్ సేవా సమితి చేయూత

అడ్డగూడూరు, ప్రభాతవార్త :



మండలంలోని చోళ్ళరామారం గ్రామంలో పేదరికంలో ఉన్న వృద్ధులకు అంబేద్కర్ సేవా సమితి చేయూతనందించారు. పేదలకు సేవ చేయాలనే లక్ష్యంతో గ్రామానికి చెందిన కొంతమంది యువకులు ఇటీవలనే ఆ సేవా సమితిని స్థాపించారు. అందులో భాగంగానే మంగళవారం తమ సొంత డబ్బులతో పేదరికంలో మగ్గుతూ ఒంటరి వృద్ధుడైన రాయల సామేలుకు రూ.4వేలు, అదేవిధంగా జీవనమే భారంగా ఉన్న మందుల పూలమ్మకు రూ.4వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. భవిష్యత్తులో మరింత మంది పేదలకు ఆర్థిక సహాయం అందిస్తూ తమ సేవా సమితి ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మందుల రాజేష్, మందుల ప్రశాంత్, గూడెల్లి గణేష్, మందుల శ్రీకాంత్, మందుల మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో ఘనంగా దసరా ఉత్సవాలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజపేట మండలంలో దసరా పండుగ ఉత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఉదయం నుండే పండుగ వాతావరణం నెలకొంది. కొత్తబట్టలు ధరించి పాలపిట్ట దర్శనం చేసుకుని గ్రామంలోని ఆలయాలను సందర్శించారు. షమీ పూజా కార్యక్రమాలు పాల్గొన్నారు. ఒకరికొకరు జమ్మిని పంచుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. రాజాపేటలోని శ్రీరామకృష్ణ సాయి మందిరంలో ఎప్పటిలాగే షమీ వృక్ష పూజను ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ నిర్వహించారు. కంకణా ధారన చేశారు. ఆశీర్వచం చేసి తీర్థప్రసాదాలు అందజేసి జమ్మిని పంచి పెట్టారు. ఈ కార్యక్రమంఓల భక్తులు అధిక సఖ్యంలో పాల్గొన్నారు. పసుపు, కుంకుమ అక్షింతలతో షమీ పూజ సందర్భంగా శ్లోకాన్ని రాయించి శమీ వృక్ష ప్రదక్షిణ చేయించి పండుగ విశేతను వివరించారు.




## గంధమల్ల గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన యువకులు

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో శివాజీ యూత్, శ్రీకృష్ణ యూత్, ఫ్రెండ్స్ యూత్, ఆదర్శ యూత్ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ .. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సేవా కార్యక్రమాలను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలుగల వెంకటేశ్వర్లు, బొత్తా రాములు, పెద్దగళ్ళ కిష్టయ్య, కుంభం వెంకటేష్, సుధగాని కిరణ్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు జినుకల ఎల్లేష్, కూకట్ల శ్రీకాంత్, ఆవుల క్రిష్ణమూర్తి, బోలు దయానంద్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

మోత్కూరు, ప్రభాతవార్త :



మోత్కూరు మండల పాటిమట్ల గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో భారీగా యువకులు, ఓటర్లు చేరారు. వీరికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ .. బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, రైతుబంధు సమితి మండలం అధ్యక్షులు రచ్చ లక్ష్మి నరసింహా రెడ్డి, సర్పంచ్ దొండే బోయిన మల్లేష్, రైతుబంధు సమితి మండలం అధ్యక్షులు కొండ సోమలు, మండల ప్రధాన కార్యదర్శి గిరిగాని శీను, గ్రామశాఖ అధ్యక్షుడు బండిరాజు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరడం జరిగింది.

## ఘనంగా విజయదశమి వేడుకలు

అడ్డగూడూరు, ప్రభాతవార్త ::

పరిధిలోని అన్ని గ్రామాల్లో సోమవారం దసరా పండుగ ఉత్సవాలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. దశమి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ దసరా పండుగను జరుపుకున్నారు. కొత్త బట్టలు ధరించి పాలపిట్టను దర్శించుకుని ఊరువాడ ముస్తాబై శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకుంటూ నమస్కారంతో దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఇక్కడ మమకారంతో.. అక్కడ ప్రతికారంతో.. రెండు చోట్ల ఈటల రాజేందర్ పోటి









**- సర్వత్ర చర్చోపర్చలు.. ఆనాడు ఈ ఇద్దరి మధ్య ఆగాథం సృష్టించింది ఎవరు..?**

**- ఈ ప్రతికార యుద్ధంలో.. మునిగేదెవరో.. తేలేదెవరో**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాజకీయాలలో.. శాశ్వత శత్రువులుగానీ, శాశ్వత మిత్రులు గానీ ఉండరు కాక ఉండరు అన్నది నానుడి.. ఆనాడు వారి ఇద్దరు ఒక తల్లి కడుపులో పుట్టిన బిడ్డలు కాకున్న.. తెలంగాణ తల్లి సాధన కోసం అలుపెరగని ప్రజా ఉద్యమాలు చేసిన తెలంగాణ బిడ్డలు వీరిద్దరు.. ఎక్కడ ఎవరి మనస్సు కలుక్కుమన్నదో.. ఎవరు తొందర పడ్డారో.. ఈ నాలుగున్నర కోట్ల జనాలకు నేటికి తెలియని తెలంగాణ చీకటి రహస్యం. 2018 అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో ఈటల రాజేందర్‌ను హుజురాబాద్ స్థానంలో ఓడించడానికి కుట్రలు పొందిందేవరు..? కూకటి వేళ్లతో రాజకీయాల నుండి పీకేయాలన్నది మరెవరో..? నేటికి అంతచిక్కని రహస్యాలే.. చివరి క్షణంలో రెండోవ సారి మంత్రి పదవి ఈటల రాజేందర్‌కు కట్టబెట్టిన.. కరోనా కాలంలో ఆ వైరస్‌లో కలిసిపోతారనుకున్నారు. పగున్నవారిని తిడితే.. బ్రమ ఉన్నవారికి తాకుతుందంటారు. ఆయనకు అక్కడ మంచిపేరే వచ్చింది. ఏం జరిగిందో.. ఎలా జరిగిందో.. అన్నతమ్ముళ్లలాగా కలిసి ఉన్న ముఖ్యమంత్రి కేసిఆర్, హుజురాబాద్ నియోజకవర్గంలో జరిగిన ప్రధాన నాలుగు బహిరంగ సభల్లో ఈటల రాజేందర్ నా తమ్ముడు.. నా కుడిభుజం.. అని ప్రజలకు పరిచయం చేసిన సందర్భాలు అనేకం. ఇంతలో ప్రగతిభవన్‌కు, ఈటల రాజేందర్ శామీర్‌పేటలో నిర్మించుకున్న కొత్త భవనం మధ్య ఎక్కడ పొరబొచ్చాలు వచ్చాయో.. అంచలంచలుగా దూరం అవుతూ వచ్చారు. ఈ ఇద్దరు మధ్యన పొగబెట్టిన ఆ ఘనులు ఎవ్వరో.. ? పొమ్మనలేక పొగపెడితే.. ఎలుకల చిచ్చుకు ఇళ్లు కాలిపోయినట్లు అన్నకు కోపం కట్టలు తెంచుకొచ్చింది.. కుడిభుజమైన తమ్ముడు.. పంతాలకు, పట్టింపులకు ఘటికుడు. అలిగి బయటికి వచ్చేసారు. నాటి నుండి నేటికి జరుగుతున్న పరిణామాలు పాటక లోకానికి విధితమే. హుజురాబాద్ నియోజకవర్గంలో 2001నుండి కమలాపూర్‌లో పుట్టి పెరిగిన బిడ్డగా తెలంగాణ ఉద్యమంలో ఈ ప్రాంతంలో సంబంధాలను పురుడు పూసుకున్న ఈటల రాజేందర్ 20సంవత్సరాల కాలంలో ఇంతింతై వటిడింతై అన్నట్లుగా.. మానవ సంబందాలపై ప్రత్యేకమైన దృష్టి సారించి, నియోజకవర్గంలోని 60వేల పై చిలుకు కుటుంబాలతో పాలలో నీళ్లలాగా కలిసిపోయి, సత్స సంబదాలను ఏర్పరుచుకున్నాడు. అది బిఆర్ఎస్ పార్టీ అయిన, బిజెపి పార్టీ అయిన, ఇంకా ఏ పార్టీ అయిన స్వతంత్ర్య అభ్యర్థిగా నిలబడ్డ విజయం సాదించే దిశగా ఈ ప్రాంతంలో జవసత్వాలను నింపుకున్నాడు. ఇప్పుడు భారతీయ జనతా పార్టీకి, హుజురాబాద్ నియోజకవర్గంలో పార్టీ పరంగా అంత బలం లేనప్పటికి, ఆయన సొంత బలాన్నే నమ్ముకుని, ప్రజలపై ఉన్న మమకారంతో ఇక్కడ పోటికి.. ఏ పార్టీతోనైనా ఢీ అంటే ఢీ అంటున్నారు.

**అక్కడ ప్రతికారంతో పోటి..** తెలంగాణ ఉద్యమంలో ఉద్యమమే ఆయుదంగా.. తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా కలిసిపోయే క్రమంలో ఈటల రాజేందర్ తమ లెఫ్ట్‌భావాలకు అనుగుణంగా తెలంగాణ ఉద్యమ రథసారధి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుతో మమేకమైపోయారు. ఈటల రాజేందర్ తెలంగాణ ఉద్యమ పార్టీలో ఉద్యమకారుడిగా పనిచేసి, ఉద్యమ పార్టీ రాజకీయంగా అవతరించిన తర్వాత ఆయన రాజకీయ ఎదుగుదలను, ఆయనకు లభిస్తున్న ఆధారణను అధికార పార్టీలోని కొందరు ఓర్వలేక ఇలాగే ముదిరిపోతే.. తమకు ఎక్కడ ముప్పు వస్తుందోనన్న అభద్రత భావంతో ఈటల రాజేందర్‌ను సమాజంలో అభాసుపాలు చేస్తూ, పేదల భూములు లాక్కున్నాడని..? వేలాది కోట్లకు ఎదిగిపోయాడని..? సిఎం సీటుకే ఎసరు పెట్టారని..? అనేక ఆరోపణలు చేసి, బయటకు సాగనంపిన తీరు.. ఈటల రాజేందర్, ఆయన కుటుంబం అనుభవించిన మానసిక క్షోభ.. అనునిత్యం ఆయన మాట్లాడుతున్న సభలు, సమావేశాలు, ప్రెస్‌మీట్లలో ప్రతికార వాంచ రాజకీయ పరంగా ప్రభలుతూనే ఉంది. రాజకీయంగా ఈటల రాజేందర్‌ను ఆభాసుపాలు చేసి, బయటకు వెళ్లగొట్టారన్నది అయన బాధ, ఒక్క మాట నన్ను అధికారం నుండి తప్పుకోమంటే సంతోషంగా వెళ్లిపోయేవాడిని అన్నదే ఈటల రాజేందర్‌కు నేటికి బాధ. 2021 అక్టోబర్ 30న జరిగిన ఉప ఎన్నికలో తనను ఓడించడానికి ఆరు వందల కోట్ల రూపాయలు ఖర్చుచేసి, ఆచారణకు ఆమోదయోగ్యం కానీ పథకాలు పెట్టి, రాష్ట్ర క్యాబినేట్‌ను, అధికార యంత్రాగాన్ని హుజురాబాద్‌లో మోహరింపజేసి, అయనను పెట్టిన కష్టాలు అంత ఇంత కాదు.. లంకలో రావణుసురుడు సీతమ్మ తల్లిని ఎన్ని ఇక్కట్లకు గురిచేసాడో.. ఆ తల్లి ఎంత రోదించిందో.. అంతకంటే మించిన బాధలను ప్రగతిభవన్ పుణ్యమా అని, తాను అనుభవిస్తున్నట్లు ఈటల రాజేందర్ భావోద్వేగంతో రాచరిక ప్రభుత్వంపై నిప్పులు చెరుగుతున్నారు. ఆ ప్రతికారంలో భాగంగానే సబ్బండ వర్గాల వెన్నుదన్నుతో ఇక్కడ నా ప్రజలతో నాకున్న మమకారంతో పోటి చేస్తున్నాను. ఈటల రాజేందర్ రెండో చోట్ల పోటి చేయడంపై ఇక్కడ హుజురాబాద్ నియోజకవర్గంలోను, అక్కడ గజ్వేల్ నియోజకవర్గంలోను రాజకీయ విశ్లేషకులు, రాజకీయవాదులు, రాజకీయ పార్టీల నేతలు ప్రజలు వీరివురి పోటీపై చర్చోపర్చలు కొనసాగిస్తున్నాయి. వీరిద్దరు ఏనాడు ప్రత్యేక్షంగా మాటలు అనుకున్న వారు అంతకన్న కాదు. వీరి మధ్యన సృష్టించబడ్డ అగాథాలు ఇరువురి మధ్య ప్రతికారంగా మారిపోయాయి. ఈ ప్రతికార ప్రవాహంలో.. రేపు మునిగేదెవరో..? తేలేదెవరో..? రాష్ట్ర ప్రజానికం వేచి చూడాల్సిందే.

# బిఆర్ఎస్ చూపు సోమారపు వైపు ?

**- తాజాగా మరోసారి మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వానం - రామగుండంలో బిగ్ డిబేట్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం దృష్టి మరోసారి మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ వైపు పడింది. ఈ సారి ఎన్నికల ఫలితాలను వడపోతతో లెక్కించి ప్రతీ సీటు కూడా ప్రాముఖ్యతతో పరిగణలోకి తీసుకొని రామగుండం మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణను మరోసారి బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు ఆహ్వానించినట్లు ఇక్కడ ప్రచారం జరుగుతుంది. బిఆర్ఎస్ పార్టీ ఆహ్వానం మేరకు సోమారపు సత్యనారాయణ మంగళవారం హైదరాబాద్ వెళ్లి అధిష్టానం పెద్దలను కలిసి చర్చించినట్లు విశ్వసీయ సమాచారం. తాజాగా జరిగిన చర్చిలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న సోమారపు సత్యనారాయణను పోటీ నుంచి విరమించుకొని బిఆర్ఎస్ పార్టీకి మద్ధతు ఇవ్వాలని అధిష్టానం ప్రతిపాదన చేసినట్లు తెలుస్తోంది. అయితే అధిష్టానం ప్రతిపాదనను సోమారపు సత్యనారాయణ అంగీకరించలేదని విశ్వసనీయ సమాచారం. తాను ఎమ్మెల్యే బరిలో ఉంటానని తప్పకుండా విజయం సాధిస్తానని నూటికి నూరు శాతం విశ్వాసంతో సత్యనారాయణ ఉన్నట్లు తెలుస్తుంది. అయితే బిఆర్ఎస్ పార్టీ అధిష్టానంతో చర్చించిన అంశాలను బట్టబయలు చేయడానికి ఆయన నిరాకరించాడు. ఈ దశలో పార్టీ అధిష్టానం ఆహ్వానం మేరకు అధిష్టానం పెద్దలనను కలిసేందుకు వెళ్లడం ఎంత లాభమో అదే స్థాయిలో నష్టం అని కూడా ఆయన భావిస్తున్నట్లు కనిపిస్తుంది. ఏది ఏమైనా సోమారపు సత్యనారాయణ ఈ విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున ఆనరు. ఆయనకు రానున్న కాలంలో ఆయన అనుకున్న ప్రతిపాదనలు కలిసి వస్తాయనే ఆశలు ఇంకా కనపడుతున్నట్లు కూడా కనిపిస్తుంది.

**ఎవరీ సోమారపు సత్యనారాయణ ?**

రామగుండం నియోజక వర్గం అనగానే సోమారపు సత్యనారాయణ గుర్తుకు వస్తారు. సోమారపు సత్యనారాయణ రామగుండం నియోజక వర్గం పునర్విభజన తరువాత ప్రకటించిన రామగుండం నుంచి మొట్టమొదటి సారిగా ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి 2009వ సంవత్సరంలో విజయం సాధించారు. ఆ తరువాత జరిగిన రాజకీయ పరిణామాలు, అప్పటి తెలంగాణ ఉద్యమం, ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఆయన అప్పటి టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆ తరువాత 2014లో జరిగిన ఎన్నికలలో టిఆర్ఎస్‌పార్టీ టికెట్‌తో టిఆర్ఎస్ అభ్యర్థిగా మరోసారి గెలుపొందారు. రెండు సార్లు వరుస విజయాలతో ఆయన మూడవ సారి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి కొన్ని ప్రత్యేక పరిస్థితుల కారణంగా ఓటమి పాలయ్యారు. అయినప్పటికీ సమీప ప్రత్యర్థిగా నిలిచారు. ఆ తరువాత భాజాపాలో చేరినప్పటికీ తీర ఎన్నికల సమయంలో బిజెపికి రాజీనామా చేసి, ప్రస్తుతం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. అలాగే స్వతంత్ర అభ్యర్థిగా ప్రకటన చేయక ముందు ఆయన చివరి ప్రయత్నంగా బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలలో టికెట్ కోసం ప్రయత్నాలు చేసి తప్పనిసరిగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రకటించారు. ఎన్నికల ప్రచారం కూడా ప్రారంభించిన సందర్భంలో మరోసారి బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆహ్వానించడం ఇక్కడ అత్యత ఆసక్తికరమైన చర్చగా రాజకీయ వర్గాలలో తయారైంది.

# అవినీతి పాలనను అంతమొందించండి

**- రామగుండం ఆడబిడ్డగా ఒక్క అవకాశం ఇవ్వండి**


**- బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల సంధ్యారాణి**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండంలో అవినీతి పాలనను అంతమొందించాలని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల సంధ్యారాణి ప్రజలకు పిలుపునిచ్చారు. రామగుండం కార్పొరేషన్ 46వ డివిజన్‌లోని కాకతీయనగర్, ఎన్టీఆర్ నగర్, రమేష్ నగర్‌లలో ఆమె మంగళవారం పాయాత్ర నిర్వహిస్తూ ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామగుండంలో నోట్ల కట్టల నాయకులకు, సామాన్య మహిళా నాయకురాలికి మధ్య పోరాటం జరుగుతుందని అన్నారు. ఈ ఎన్నికల్లో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టైయినా సరే ఎలాగైనా ఎన్నికల్లో గెలవాలని కొంత మంది నాయకులు చూస్తున్నారని, వారికి ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం బలపరచాలని కోరారు. ఎన్నో పరిశ్రమలతోపాటు దేశ రక్షణలో కీలక భూమిక పోషిస్తున్న ప్రధాని మోడీ దేశ ప్రజల కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. రామగుండంను ఇప్పటికే అవినీతి మయంగా మార్చిన నాయకులను నిలదీసే సమయం వచ్చిందని, అలాంటి నాయకులకు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని, రామగుండం ఆడబిడ్డగా ఆదరించి తనకు ఒక్క అవకాశం కల్పించాలని కోరారు. ఈ పాదయాత్రలో బిజెపి నాయకులు గోగుల రవీందర్ రెడ్డి, మాతంగి రేణుక, షంషీర్, పాషా, రాజారాం, జెన్నన్న, బోడకుంట జనార్ధన్, సంజీవ్, రంజిత్, సత్యం, రవితేజ, బాలు, నవీన్, హఫీజ్ తదితరులున్నారు.

# నేదునూర్ నిర్వాసితులను పట్టించుకోని రసమయి

**- మాజీ ఎమ్మెల్యే బిజెపి నాయకులు ఆరేపల్లిమోహన్**



**తిమ్మాపూర్,ప్రభాత వార్త** నేదునూర్ పవర్ ప్రాజెక్ట్ కోసం రైతుల నుండి సేకరించిన భూనిర్వవాసితులను పట్టించుకోవడం లేదని మానకొండూర్ నియోజకవర్గం బీజేపి అభ్యర్థి ఆరేపల్లి మోహన్ ఆరోపించారు. మంగళవారం రేణికుంట, గొల్లపల్లి ,లక్ష్మీదేవిపల్లి,నేదునూర్,వచ్చునూర్,రాంహన్మాన్ నగర్, జూగుండ్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంతకుముందు రేణికుంట, గొల్లపల్లిలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వచ్చునూర్ లో ఆరేపల్లి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో చాలా సమస్యలున్నాయని వాటిని పట్టించుకునే స్దితిలో ప్రజాప్రతినిధులు లేరని విమర్శించారు.సమస్యలపై అడిగే స్దానిక సంస్దల ప్రజాప్రతినిధులపై రసమయి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నరని ఎంతోమంది తనకు తెలుపుతున్నారని పేర్కొన్నారు.గొల్లపల్లినుండి జూగుండ్ల వరకు జరిగిన అబివృద్ధి పనులను రసమయి చేయలేదని అన్నారు.ఎన్నో రకాల మౌలిక సదుపాయాలు లేని గ్రామాలుగా మిగిలిపోయాయని అన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం పనిచేసే పార్టీ బీజేపి అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ సారద్యంలో దేశ వ్యాప్తంగా అమలవుతున్నసంక్షేమ పథకాల్లో వివక్ష లేదని అందుకు నిదర్శనం కరోనా కాలంలో ఇంటింటికిఅందించిన వాక్సినేషన్ కార్యక్రమేనని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,మండల అద్యక్షులు సుగుర్తి జగద్వీరా చారి,మాజీ జడ్పీటీసీ ఎడ్ల జోగిరెడ్డి,మాజీ ఎంపీటీసీతోడెంగా కొంరయ్య,మండల ఉపాద్యక్షులు పబ్బ తిరుపతి, కిసాన్‌మోర్చా అధికార ప్రతినిధి వేల్పుల రవిందర్ యాదవ్,సీనియర్ నాయకులు చింతల శ్రీనివాస్,బిజేవైయం అద్యక్షులు గడ్డం అరుణ్, మామిడి రాజు, మావురపు సంపత్,బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్,కొయ్యడ శ్రీనివాస్, బోనాల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమాకాంత్ రావు

**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రముఖ న్యాయవాది ఆవునూరి రమాకాంత్ రావు బిఆర్ఎస్‌లో చేరారు. మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు, ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావుల సమక్షంలో రమాకాంత్ రావు బిఆర్ఎస్‌లో చేరారు. సిరిసిల్లకు చెందిన రమాకాంత్ రావు బిజెపి పార్టీ పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామ చేస్తున్నట్లు ఉదయం ప్రకటించి సాయంత్రం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిజెపి సిరిసిల్ల టికెట్ రాణి రుద్రమకు కేటాయించడంతో అసంతృప్తితో రమాకాంత్ ఆ పార్టీకి రాజీనామ చేశారు. ఈ కార్యక్రమంలో టెక్స్‌టైల్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షులు తోట ఆగయ్య, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



# చేయి చేయి కలుపుదాం.. కాంగ్రెస్‌ని అధికారంలోకి తెద్దాం

## - ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 24 ప్రభాతవార్త :** హుజూర్‌నగర్‌కు ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో నాయకులు, కార ్యకర్తలు చేయి చేయి కలిపి సమిష్టిగా చేయి గుర్తుపై ఓటు వేసేలా పని చేసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని నల్లగొండ ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్‌లో మార్కెట్ కమిటి చైర్మన్ దొంతగాని లక్ష్మమ ్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్ దొంతగాని పద్మలతోపాటు బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట ్రంలో నియంతృత ్వ కేసిఆర్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ ్యతిరేకత ఉందని, ముఖ్యంగా నిరుద్యోగులు కెసిఆర్‌ను ఓడించేందుకు సిద్ధంగా ఉనా ్నరన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం దోచుకొనే, దాచుకునే కుటుంబం అయితే కా ంగ్రెస్ పార్టీ ఇందిర, రాజీవ్‌ల వంటి ప్రధానుల ప్రాణత్యాగాలు చేసిన పార్టీ అన్నారు. హుజూర్‌నగర్ ప్రాంతంలో అభివృద్ధి అని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి అందులో తన కమీషన్ ఎంతో చెప్పాలని డిమాండ్ చేశారు. పోలీస్ వ్యవస్థ వెనుక షాడోలా పనిచేస్తూ అమాయకులను, ఎస్సీ, ఎస్టీలను అ క్రమ కేసులతో వేధిస్తున్న ఎమ్మెల్యేకు ప్రజలు ఓటమితో తగిన బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న సమయంలో కోట్లాది రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు, రైతుల కోసం వేల కోట్ల రూపాయలతో లిఫ్టలను ఏరా ్పటు చేశానన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిన దళిత, గిరిజనులకు మూడు ఎకరాల భూమిఎటు పోయిందని అన్నారు. ఇంటికో ఉద్యోగం కాదు కదా ఊరికో ఉద్యోగం కూడా రాలేదనే విషయం ప్రజలు గమనించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల ్లం



ప్రభాకర్‌రెడ్డి, ఎరగాని నాగన్నగౌడ్, సాముల శివారెడ్డి, అరుణ్‌కుమార్, గెల్లి రవి, సంపత్‌రెడ్డి, ఈడ్పుగంటి సుబ్బారావు, గల్లా వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, సైదా, జక్కుల మల్లయ ్య తదితరులున్నారు.

### 24, 25 వార్డుల్లో కాంగ్రెస్‌లో పలువురు చేరిక ...

పట్టణంలోని 24, 25 వార్డులలో సీతారాంనగర్, ఇతర వీధుల నుండి కాంగ్రెస్ నాయకులు ఆదెర్ల శ్రీనివాసరెడ్డి ఆధ్వర ్యంలో 300 కుటుంబాలు బిఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్య క్రమంలో నాయకులు శివారెడ్డి, ఎరగాని నాగన్నగౌడ్, దొంగరి వెంకటేశ్వర్లు, కస్తాల శ్రావణ్, ఉపేందర్‌లు పాల్గొనగా పార్టీలో చేరిన వారిలో శ్రీనివాస్,రాము, లక్ష్మణ్, జక్కుల మల్లయ ్య, లింగరాజు, సంపంగి నర్సింహ, సతీష్, నాగమణి, అలివేలు, మంగమ్మ, రాంబాబు తదితరులున్నారు.

# త్రిపుర గవర్నర్‌ను సత్కరించిన తిరుమల బ్యాంకు చైర్మన్ చంద్రశేఖర్



**రాజాపేట, ప్రభాతవార్త :** రాజాపేటకు చెందిన శ్రీరామకృష్ణ సాయి మందిరం ఆలయ ట్రస్ట్ శాశ్వత గౌరవ అధ్యక్షుడు ,తిరుమల బ్యాంకు చైర్మన్ నంగునూరు చంద్రశేఖర్‌గుప్తా మంగళవారం త్రిపుర గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టనున్నట్లు నల్లు ఇంద్రసేనారెడ్డిని కలిసి సత్కరించారు. మలక్‌పేటలో ఆయన కలిసి ప్రత్యేకంగా శాలువా, పూలదండ, శ్రీవెంకటేశ్వర స్వామివారి జ్ఞాపికను అందజేశారు. 40 సంవత్సరాల వీరి స్నేహంను గుర్తు చేసుకుంటూ గత స్మృతులను నెమరు వేసుకున్నారు. మొదటి తిరుమలా బ్యాంకు ప్రారంభోత్సవానికి హాజరైన విషయాన్ని కూడా గుర్తు చేసుకుని ప్రస్తుత పరిస్థితులపై చర్చించుకున్నారు. వ్యాపారం, వీరి స్నేహంపై కొద్దిసేపు మాట్లాడుతున్నారు.

# చెలరేగిన పిచ్చికుక్కలు

## -10మందిపై దాడి

## -తీవ్రంగా గాయపడిన వారిని హైద్రాబాద్ ఫీవర్ ఆసుపత్రికి తరలింపు

**మోత్కూరు, ప్రభాతవార్త :** మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని అంగడి బజార్‌కు చెందిన వారిపై రెండు పిచ్చికుక్కలు దాడి చేయడంతో 10 మందికి పైగా గాయపడ్డారు. మంగళవారం వీధుల గుండా కాలినడకన నడిచే వారిపై రెండు పిచ్చికుక్కలు ఎదురుగా వస్తున్న వారిపై దాడి చేసి గాయపరిచాయి. గాయపడిన వారిని మోత్కూరు ఆసుపత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స చేశారు. తీవ్రంగా గాయపడిన వారిని హైద్రాబాద్‌లోని ఫీవర్ ఆసుపత్రికి తరలించారు. ఒకేసారిగా కుక్కలు దాడి చేయడంతో మోత్కూరు పట్టణ





ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. నేడు కుక్కలు .. రేపు కోతుల దాడి చేస్తాయని పాలక మున్సిపల్ వర్గం పట్టించుకోవడం లేదని పట్టణ ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. కుక్కలను, కోతులను అరికట్టి స్థానిక ప్రజల ప్రాణాలను కాపాడాలని వారు కోరుతున్నారు. గాయపడిన వారిలో ఎడ్ల గణేష్, కందుల గణేష్, ఎడ్ల పకీర్, కందుకూరి గణేష్, మేడబోయిన లింగమ్మ తదితరులు ఉన్నారు.

# మిర్యాలగూడలో కేంద్ర బలగాల కవాతు: డిఎస్‌పి వెంకటగిరి



**మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 24 ప్రభాతవార్త :** మిర్యాలగూడ పట్టణంలో మంగళవారం సమస్యాత్మక ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ ఇండో టిబెటన్(ఫోర్స్) బలగాలు సమస్యాత్మక ప్రాంతాల్లో కవాతు నిర్వహించారు. ఎన్నికల నియమాలలో భాగంగా చేపట్టిన ఈ కవాతు మిర్యాలగూడ డిఎస్‌పి కె.వెంకటగిరి అధ్వర్యంలో ఒన్‌టౌన్ సిఐ రాఘవేందర్ మార్గదర్శనంలో ఒన్‌టౌన్ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాలైన రాంనగర్,షాబునగర్, గాంధీనగర్, కలాల్‌వాడ, బంగారం షాపులబజార్ తదితర ప్రాంతాల్లో సాయుధులైన 46మంది కేంద్ర బలగాలు వెంటరాగా కవాతు నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురికావాల్సిన అవసరం లేదని, ప్రతిక్షణం పోలీసులు కేంద్ర బలగాల పర్యవేక్షణలో శాంతియుతంగా ఎన్నికలు సజావుగా జరిగేలా బందోబస్తు కల్పించామని డిఎస్‌పి వెంకటగిరి తెలిపారు. ప్రజల్లో ధైర్యాన్ని నింపేందుకు కేంద్ర పోలీస్ బలగాలతో ఈ కవాతు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు శ్రీనునాయక్, శివతేజ తదితరులు పాల్గొన్నారు.

# ధూంధాంగా జిల్లాలో ఎన్నికల దసరా ఉత్సవాలు







## -ఏరులై పారిన మద్యం

## -అనుచరులకు డబ్బులు పంపిణీ చేసిన రాజకీయ పార్టీలు

**భువనగిరి, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజలకు అతిపెద్ద పండుగ అయిన దసరాను యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలు అత్యంత ఆనందోత్సాహాల మధ్య ధూమ్ ధామ్‌గా జరుపుకున్నారు. దసరా అంటేనే అమ్మవారి పూజలు, తినుడు, తాగుడు చిందేసుడు. దీనికి తోడుగా జనరల్ ఎన్నికల రావడంతో ఇంకేముంది గ్రామాలు తాగి ఊడి చిందేసి ధూంధాంగా దసరా ఉత్సవాలను జరుపుకున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్ధులు గ్రామాలలో ముఖ్య నాయకులకు డబ్బు, మద్యం అవసరమున్న చోట మేకపోతులు సరపరా చేసి తమ ఖాతాల్లో వేసుకున్నారు. జిల్లాలో మద్యం దసరా పేరు మీద ఏరులై పారింది. అనేక వైన్ షాపులు, బార్లలో సరిపడా మద్యం దొరకక ఇబ్బందులకు గురయ్యారు. ఇతర ప్రాంతాల నుండి జిల్లాలో నుండి మద్యాన్ని కొనుగోలు చేసుకున్నారు.

**పట్టణంలో ఘనంగా దసరా ఉత్సవాలు**

ప్రతి ఏటా ఆనవాయితీగా నల్లగొండ చౌరస్తా బ్రహ్మంగారి గుడి వద్ద రామ్‌తడాక్ భక్త భజన మండలి ఆధ్వర్యంలో జరిగే దసరా ఉత్సవాలు ఈ సారి కూడా అత్యంత వైభవంగా వేలాదిమంది భక్తజనుల మధ్య ధూమ్ ధూమ్‌గా జరిగాయి. చెడుపై మంచి సాధించిన విజయానికి ధర్పణం విజయదశమి. ఈ సందర్భంగా రావణాసురుడి అతిపెద్ద ఫ్లెక్సీ బొమ్మను తయారు చేసి ఆ బొమ్మను టపాకాయలతో పేల్చే రావణ దహన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి చేశారు. అనంతరం వందలాది మంది యువత డీజే పాటలకు ఆడి పాడి చిందులు వేశారు. కార్యక్రమానికి హాజరైన ప్రజలంతా బ్రహ్మంగారి ఆలయాన్ని శ్రీరామచంద్రుడు ఆలయాన్ని, అమ్మవారి ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. జమ్మి చెట్టు చుట్టూ ప్రదర్శన చేసి జమ్మి ఆకులు తీసుకుని ఒకరికి ఒకరు ఇచ్చుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, బీజేపీ పార్టీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి, బీజేపీరాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతంరెడ్డి రవీందర్, పాశం భాస్కర్, కౌన్సిలర్ పంగ రెక్కల స్వామి, బుర్ర రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విఫ్ సునీతకి పండుగ శుభాకాంక్షలు తెలిపిన బిఆర్‌ఎస్ నాయకులు



**మోటకొండూర్, ప్రభాతవార్త :** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా ఈ సందర్భంగా ఆలేరు బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బొట్ల యాదయ్య ఆధ్వర్యంలో మంగళవారం యాదగిరిగుట్టలోని గొంగిడి నివాసంలో దసరా పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బోట్ల యాదయ్య మాట్లాడుతూ..ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డినీ అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి బురాన్, ఎగ్గిడి కృష్ణ, సిరబోయిన నర్సింగ్ యాదవ్ బొట్ల, ప్రశాంత్ బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.